నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 10-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 94 పేజీలు:6 వెల: రూ.1/-

ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి..

హైదరాబాద్, డిసెంబర్ 9 ఆంధ్ర – ఒడిస్సా సరిహద్దుల్లోని ఒడిశాలోని కొందమాల్ జిల్లా మటకుప రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఎదురుకాల్పులు జరిగాయి.

ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. తాడికొల గ్రామ సమీపాన కూంబింగ్ చేస్తున్న బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరపడంతోపాటు, గ్రనేడ్లతో దాడి చేశారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి.

స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, మావోయిస్టుల మధ్య జరిగిన ఈ కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోలు మృతి చెందగా, మరికొందరు తప్పించుకున్నారు. ఈమేరకు ఐజీ అమితాబ్ ఠాకూర్ వివరాలు వెల్లడించారు. మృతుల్లో ఒకరిని ఏసీఎం ర్యాంక్ కమలగా గుర్తించామని, మరొకరి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

మెట్రో రెండో దశకు శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 9 రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మెట్రో రెండోదశ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. నాగోల్–రాయదుర్గం కారిడార్–3కు కొనసాగింపుగా రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించే ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రోకు గచ్చిబౌలి సమీపంలోని ఐకియా ఎదుట ఉన్న మైండ్‌స్పేస్ వద్ద మునాదిరాయి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, మంత్రులు కేటీఆర్, మహముద్ అలీ, సబిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీలు కేశవరావు, రంజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ నగరానికి చెందిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రెండోదశ విస్తరణలో భాగంగా రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు (31 కి.మీ.) వరకు కేవలం 26 నిమిషాల్లో ప్రయాణించేలా హైదరాబాద్ మెట్రో రైల్ ఏర్పాట్లు చేస్తున్నది. విమానాశ్రయానికి త్వరగా చేరేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నది. పిల్లర్లతోపాటు 2.5 కిలోమీటర్ల మేర భూగర్భంలో రైలు మార్గాన్ని నిర్మించనున్నది. అవుటర్ రింగ్‌రోడ్డు వెంట నిర్మించే ఈ మార్గంలో 120 కి.మీ వేగంతో ప్రయాణించేలా ఎయిరో డైనమిక్ టెక్నాలజీని వినియోగించనున్నారు. ప్రస్తుత మెట్రో స్టేషన్ల కంటే ఎయిర్‌పోర్టు మెట్రో స్టేషన్లు క్లోజ్డ్ సర్క్యూట్‌తో ఉంటాయి. రైలు వచ్చినప్పుడే ప్లాట్‌ఫాం గేట్లు తెరుచుకొంటాయి. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు 8–9 స్టేషన్లు ఉండనున్నాయని, కార్గో లైన్, ప్యాసింజర్ లైన్ వేర్వేరుగా ఉంటాయని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మూడేండ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సీఎం కేసీఆర్ ఎయిర్‌పోర్టు మెట్రో కారిడార్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో ఎల్బీనగర్–మియాపూర్, నాగోల్–వనస్థలిపురం, జేబీఎస్–ఎంజీబీఎస్ రూట్లలో మెట్రో ఇప్పటికే సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. వీటితోపాటు నగరంలోని మరిన్ని ప్రాంతాలకు మెట్రో సేవలు అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో రెండోదశను ప్రారంభించనున్నది. ఈ దశలో రాయదుర్గం–శంషాబాద్ ఎయిర్‌పోర్టు (31 కి.మీ.), బీహెచ్ఈఎల్–లక్డీకాపూల్ (26 కి.మీ.), నాగోలు–ఎల్‌బీనగర్ కి.మీ.) మొత్తం 62 కిలోమీటర్లు విస్తరించేందుకు డీపీఆర్‌లను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రూ.6,250 కోట్లతో రాయదుర్గం–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పనులను చేపట్టింది. 31 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గాన్ని మూడేండ్లలో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

హైదరాబాద్ ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో : సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 9 హైదరాబాద్ నగర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. భవిష్యత్‌లో హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మెట్రోను విస్తరిస్తామని కేసీఆర్ ప్రకటించారు. కేంద్ర సహకారం ఉన్నా లేకున్నా.. మెట్రోను విస్తరిస్తామని సీఎం స్పష్టం చేశారు. మైండ్ స్పేస్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 31 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మెట్రో పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర నగర్ పోలీసు అకాడమీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మైండ్ స్పేస్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు సుమారు 31 కిలోమీటర్ల దూరం.. వందకు వంద శాతం రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, జీఎంఆర్ నిధులతో ప్రారంభం చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నానని కేసీఆర్ చెప్పారు.

హైదరాబాద్ సుప్రసిద్ధమైన నగరం. ఒక సందర్భంలో దేశ రాజధాని ఢిల్లీ కంటే కూడా వైశాల్యంలో, జనాభాలో పెద్దదిగా ఉన్న నగరం హైదరాబాద్. ఇది చరిత్ర చెప్తున్నటువంటి సత్యం. హైదరాబాద్ నగరంలో చెన్నై కంటే దేశంలోని అనేక ఇతర నగరాల కంటే ముందుగా 1912లోనే ఎలక్ట్రిసిటీ వచ్చిన నగరం. మనకు 1912లో కరెంట్ వస్తే చెన్నై నగరానికి 1927లో అక్కడ కరెంట్ రావడం జరిగింది. చరిత్రలో నిజమైన కాస్మోపాలిటన్ సిటీగా అన్ని వర్గాలను, కులాలను, మతాలను, ప్రాంతాలను, జాతులను అందర్నీ అక్కున చేర్చుకోని అద్భుతమైనటువంటి విశ్వనగరంగా ఉన్న హైదరాబాద్ ఈ రోజు ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ కోసం మెట్రోకు శంకుస్థాపనం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మున్సిపల్, హెచ్ఎండీఏ, మెట్రో రైలు వారిని జీఎంఆర్ ఎయిర్‌పోర్టు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

భూగోళం మీదనే హైదరాబాద్ సేఫ్గేస్ట్..

హైదరాబాద్ నగరం చరిత్రలోనే గొప్పది కాదు. వర్తమానంలో కూడా చాలా గొప్పది. దేశంలో ఏ నగరంలో లేనటువంటి సమశీతల వాతావరణం ఉంది. భూంకపాలు రాకుండా, భూగోళం మీదనే సేఫెస్ట్‌గా ఉండే నగరం హైదరాబాద్. అన్ని భాషలు, సంస్కృతులు కలిగిన ఉన్నవారు ఉన్నారు. అనేక రాష్ట్రాలు, దేశాల నుంచి ఈ నగరంలో సహజీవనం సాగిస్తున్న సంగతి తెలుసు. గుల్జార్ హౌస్ వద్ద 300 సంవత్సరాల క్రితం వచ్చినటువంటి ప్రజలు ఉన్నారు. ఈ కల్చర్ మన సొంతం. గతంలో హైదరాబాద్ నగరం గొప్పగా ముందుకు పోలేదు. సమైక్య పాలకుల వల్ల చాలా బాధలు అనుభవించాం. మాకు కరెంట్ ఇవ్వండి, సరిపోవడం లేదు. వర్కర్స్ బాధపడ్డారు. వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతాం అని పారిశ్రామిక వేత్తలు ఇందిరా పార్కు వద్ద ధర్నాలు చేశారు. హైదరాబాద్‌లో ఏ బస్తీకి వెళ్లినా చాలా భయంకరమైన మంచినీటి బాధలు ఉండే చూశాం.అనుభవించాం. కృష్ణా, గోదావరి నుంచి నీటి సరఫరా పనులు సత్తనడకన నడిచాయి. అవన్నీ క్లియరెన్స్‌లు సాధించి మంచినీటి వసతి ఏర్పాటు చేసుకున్నాం. క్షణం పాటు కరెంట్ పోని పరిస్థితి చేసుకున్నాం. హైదరాబాద్‌ను పవర్ ఐలాండ్‌గా మార్చాం. హైదరాబాద్ నగరం పవర్ సెక్టార్‌లో అనుసంధానం అయింది. న్యూయార్క్, లండన్, పారిస్‌లో కరెంట్ పోవచ్చు కానీ హైదరాబాద్‌లో మాత్రం కరెంట్ పోదు. ఇటువంటి అద్భుతమైన నగరంగా తయారు అవుతోంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

ట్రాఫిక్ కష్టాలు తీర్చుకుంటున్నాం

గొప్ప గొప్ప పరిశ్రమలు హైదరాబాద్‌లో కొలువుదీరుతున్నాయి. పరిశ్రమల రంగంలో ముందుకు దూసుకుపోతున్నాం. అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్లతో ట్రాఫిక్ కష్టాలు తీర్చుకుంటున్నాం. ఆఫీస్ స్పేస్, రియల్ ఎస్టేట్ రంగంలో నిబంధనలు సడలించడంతో నిర్మాణం రంగం పుంజుకుంది. చాలా గొప్పగా ముందుకు పురోగమిస్తున్నాం. ఎయిర్‌పోర్టులో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. రెండో రన్ వే కూడా వస్తుంది. ఆ విధంగా ఈ మెట్రో రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసుకుని అందుబాటులోకి తీసుకువస్తాం.

పేదల ఆధీనంలో ఉన్న భూముల గురించి వెసులుబాటు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కోరారు. ఆ సమస్యను కూడా పరిష్కారం చేస్తాం. కరోనా వల్ల వెసులుబాటు తగ్గినప్పటికీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాం. ప్రపంచంలో కాలుష్య రహితమైనటువంటి, ట్రాఫిక్ రద్దీని నివారించగలిగేటువంటి ఏకైక మార్గం మెట్రో. హైదరాబాద్ లో ఇంకా విస్తరించాల్సి ఉంది. బీహెచ్ఈఎల్ నుంచి మెట్రో రావాల్సి ఉంది. హైదరాబాద్ చుట్టూ మెట్రో రావాల్సి ఉంది. కేంద్రం సహకారం ఉన్నా లేకున్నా ఆ సౌకర్యాలు కలిగించుకుంటాం అని కేసీఆర్ తెలిపారు.

అద్భుతమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలి

హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలు, మంత్రులు, ముందుకు పురోగమిస్తున్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మరిన్ని విజయాలు సాధించాల్సిన అవసరం ఉంది. అద్భుతమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుంది వెనుకాడదు. ప్రపంచలోనే ఒక అద్భుతమైన నగరంగా పేరు ప్రఖ్యాతులు కలిగిన ఉన్న హైదరాబాద్ ను మరింత తీర్చుదిద్దుతాం. పచ్చదనంలో మనం పురోగమించాం. వరల్డ్ గ్రీన్ సిటీ బెస్ట్ అవార్డు మనకే రావడం జరిగింది. ఇంకా ఎన్నో అవార్డులు హైదరాబాద్ సొంతం అయ్యాయి. ఘతుల్లాగూడలో నిర్మించిన స్మశాన వాటిక అద్భుతంగా ఉందని చెప్తే గర్వపడ్డాను. మనం ఎంత చేసినా ఇంకా తక్కువే. చాలా మంది లక్షల సంఖ్యలో హైదరాబాద్ జనాభాను పెంచుతున్నారు. తగురీతిలో మురుగునీటి, మంచినీటి సదుపాయాలు కల్పించుకోవాలి. జనాభా పెరుగులదకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలి. ప్రాథమిక అవసరాల్లో ముందు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం, ఆర్థిక ప్రేరణ ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పత్రాలపై సంతకం చేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 9 తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సరిగ్గా మధ్యాహ్నం 1.20 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి పత్రాలపై సంతకం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు జేడీఎస్ చీఫ్ కుమారస్వామి, నటుడు ప్రకాశ్ రాజ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కండువాను కేసీఆర్ ధరించారు. ఈ కార్యక్రమంలో ఆయా రాష్ట్రాలకు చెందిన రైతు సంఘాల నాయకులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజకీయ యవనికపై కొత్త ధ్రువతార వెలిసింది. కొత్త జాతీయ పార్టీ ఏర్పాటైంది. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఇప్పుడు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారింది. 21 ఏండ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు కలిసి భారతదేశ తలరాతను మార్చేందుకు నడుం బిగించారు. 'తెలంగాణను ఏ విధంగానైతే అభివృద్ధి చేసుకొన్నామో.. అదే విధంగా దేశాన్ని బాగుచేసుకొనేందుకు కదులుదాం' అని సీఎం కేసీఆర్ దసరా రోజు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 'మన పార్టీ పేరు ఇకపై భారత రాష్ట్ర సమితి' అని నాడు ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. పేరు మార్పును ఆమోదిస్తున్నట్టు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు గురువారం లేఖ రాసింది. దీంతో టీఆర్ఎస్ నేటి నుంచి బీఆర్ఎస్‌గా అవతరించింది.

ప్రైవేటుకు దీటుగా గురుకులాల్లో నాణ్యమైన విద్య: మంత్రి సత్యవతి

హైదరాబాద్, డిసెంబర్ 9 ప్రైవేటుకు దీటుగా గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. గిరిజన బిడ్డలను విద్యావంతులను చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడకముందు 91 గిరిజన గురుకులాలు మాత్రమే ఉండేవని, టీఆర్ఎస్ ప్రభుత్వం మరో 92 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ సీట్లు సాధించిన గిరిజన గురుకుల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే గిరిజనుల్లో అక్షరాస్యత శాతం ఇప్పుడు అత్యధికంగా పెరిగిందన్నారు. గిరిజనులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు.ప్రతిభ కళాశాలలను స్థాపించామని, విద్యార్థులకు ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీలకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, తద్వారా ప్రతి ఏడాది వందల మంది జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన సంస్థల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. ఇలాంటి విద్యార్థులకు ప్రోత్సహించడానికి ప్రతి ఐఐటీ విద్యార్థికి ఒక లాప్‌టాప్, రూ.50 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

దూసుకొస్తున్న మండూస్ తుఫాను.. ఆ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

చెన్నై, డిసెంబర్ 9బంగాళాఖాతంలో ఏర్పడిన మండూస్ తుఫాను ఇవాళ తెల్లవారుజామున తీవ్ర తుఫాన్‌గా రూపు మార్చుకుని తీరం వైపు దూసుకొస్తున్నది. దాంతో భారత వాతావరణ కేంద్రం అధికారులు తమిళనాడులోని మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. ఉత్తర తమిళనాడు తీరంలోని చెంగల్పట్టు, విల్లుపురం, కాంచీపురం జిల్లాలపై తుఫాను ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్ జారీచేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి వాయవ్య బంగాళాఖాతం వైపు కదులుతున్న మండూస్ తుఫాను.. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరంలో తీరాన్ని తాకే అవకాశం ఉన్నది. తమిళనాడు ఉత్తర తీరంతోపాటు, పక్కనే ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో పుదుచ్చేరి, శ్రీహరికోటకు మధ్య, మహాబలిపురం చుట్టుపక్కల 65 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు.

మండూస్ తుఫాను నేపథ్యంలో గ్రేటర్ చెన్నై కార్పోరేషన్ అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. నగరంలోని పార్కులను, ప్లే గ్రౌండ్‌లను మూసివేయించారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పార్కులను, ప్లే గ్రౌండ్‌లను తెరవద్దని ఆదేశించారు. పైగా మండూస్ తుఫాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై గ్రేటర్ చెన్నై కార్పోరేషన్ కమిషనర్ ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతున్నారు.

కొలీజియం వ్యవస్థపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

–కొలీజియం వ్యవస్థ ఈ దేశం రూపొందించిన చట్టం

– దాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని కేంద్రానికి తేల్చిచెప్పిన ధర్మాసనం

న్యూ డిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);న్యాయమూర్తుల నియామకం బదిలీకి సంబంధించిన కొలీజియం వ్యవస్థ పై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. కొలీజియం వ్యవస్థ ఈ దేశం రూపొందించిన చట్టమని.. దాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని కేంద్రానికి తేల్చిచెప్పింది. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదని విస్పష్ట ప్రకటన చేసింది. ఇటీవల న్యాయమూర్తుల నియామకం బదిలీకి సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం చేసిన పలు సిఫారసులను కేంద్రం ఆమోదించలేదు. అంతేకాకుండా కొలీజియం వ్యవస్థపై కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందులోనూ ఉపరాష్ట్రపతి ధనకడ్ అయితే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ సమక్షంలోనే కొలీజియం వ్యవస్థను తప్పుబట్టారు.ఈ నేపథ్యంలో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కొలీజియం సిఫార్సు చేసిన పేర్లను ఆమోదించడంలో కేంద్రం జాప్యం చేస్తోందంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను తాజాగా న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.కె.కౌల్ జస్టిస్ అభయ్ ఎస్.ఓకా జస్టిస్ విక్రమ్నాథ్ ధర్మాసనం విచారించింది.ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పనిచేస్తున్న వారు కొలీజియం వ్యవస్థపై వ్యాఖ్యలు చేయడంపై సుప్రీం ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాంటి వారిని నియంత్రించాలని అటార్నీ జనరల్(ఏజీ) ఆర్.వెంకటరమణికి తెలిపింది.''సుప్రీంకోర్టుకు న్యాయసమీక్ష అధికారం లేదని ప్రభుత్వంలో రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారే చెబుతున్నారు. రేపు రాజ్యాంగ మౌలిక స్వరూపం కూడా రాజ్యాంగంలో లేదని అంటారు. కొలీజియం వ్యవస్థకు వ్యతిరేకంగా నేతలు చేసిన వ్యాఖ్యలపై మాకు అభ్యంతరం ఉంది. నియంత్రణ పాటించాలని వారికి సలహా ఇవ్వండి'' అని ధర్మాసనం అటార్నీ జనరల్ను సూచించింది.కొలీజియం.. రాజ్యాంగ ధర్మాసనం ఆమోదించిన వ్యవస్థ అని సుప్రీంకోర్టు పేర్కొంది. కొలీజియంకు వ్యతిరేకంగా కొందరు వ్యాఖ్యలు చేసినంత మాత్రాన అది చట్టం కాకుండా పోదని తెలిపింది. ప్రభుత్వాలు చేసిన చట్టాలను కూడా కొందరు వ్యతిరేకిస్తుంటారని గుర్తు చేసింది. అంతమాత్రం చేత వాటి అమలును నిలిపివేయాలా అని నిలదీసింది. ఏ చట్టాన్ని పాటించాలి? దేన్ని పాటించకూడదు అనేది వ్యక్తులకే వదిలేస్తే మొత్తం వ్యవస్థే కుప్పకూలుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా హెచ్చరించింది.పునరుద్ఘాటించిన పేర్లనే రెండు సందర్భాల్లో కొలీజియం వెనక్కి తీసుకుందని దీని ప్రకారం చూస్తే సుప్రీంకోర్టుకే స్పష్టత లేదన్న అనుమానాలు తలెత్తుతున్నాయని అటార్నీ జనరల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి అరుదైన సందర్భాలను ఆధారంగా చేసుకొని పునరుద్ఘాటించిన పేర్లను తప్పనిసరిగా ఆమోదించాలన్న ధర్మాసనం ఉత్తర్వులను విస్మరించే అధికారం ప్రభుత్వానికి లేదంది. ఇటీవల కేంద్రం కూడా 19 పేర్లను తిరిగి పంపిన విషయాన్ని గుర్తు చేసింది. చట్టానికి సంబంధించి ఈ న్యాయస్థానమే తుది నిర్ణేత అని సుప్రీంకోర్టు తెలిపింది. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నా అవన్నీ న్యాయస్థానాల సమీక్షకు లోబడే ఉండాల్సిందేనని పేర్కొంది. ఈ కోర్టు నిర్దేశించిన చట్టాలను అందరూ అనుసరించాలని ధర్మాసనం తేల్చిచెప్పింది.

బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ప్రత్యేక పూజలు

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పూజలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. సీఎంతోపాటు జేడీఎస్ చీఫ్ కుమారస్వామి, సినీ నటుడు ప్రకాశ్ రాజ్, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంత్రులు కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ భవన్‌కు చేరుకున్న సీఎం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఇప్పుడు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారింది. 21 ఏండ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు కలిసి భారతదేశ తలరాతను మార్చేందుకు నడుం బిగించారు. 'తెలంగాణను ఏ విధంగానైతే అభివృద్ధి చేసుకొన్నామో.. అదే విధంగా దేశాన్ని బాగుచేసుకొనేందుకు కదులుదాం' అని సీఎం కేసీఆర్ దసరా రోజు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 'మన పార్టీ పేరు ఇకపై భారత రాష్ట్ర సమితి' అని నాడు ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది.

ఢిల్లీ ఎర్రకోటపై ఎగిరేది గులాబీ జెండానే : సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 9 ఢిల్లీ ఎర్రకోటపై ఎగిరేది గులాబీ జెండానే అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ భారత రాష్ట్ర సమితి నినాదం అని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు తెలంగాణ భవన్‌లో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సమావేశం సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. దేశ పరివర్తన కోసమే భారత రాష్ట్ర సమితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో గెలవాల్సింది ప్రజలు.. రాజకీయ పార్టీలు కాదన్నారు. దేశానికి ఇప్పుడు కొత్త ఆర్థిక విధానం అవసరమని చెప్పారు. జాతీయ స్థాయిలో కొత్త పర్యావరణ విధానం అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారికత కోసం కొత్త జాతీయ విధానం అమలు చేయాలన్నారు. రాబోయేది రైతు ప్రభుత్వమే అని సీఎం స్పష్టం చేశారు. త్వరలోనే పార్టీ పాలసీలు రూపొందిస్తామన్నారు. రైతుపాలసీ, జల విధానం రూపొందిస్తాం అని పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహిస్తాం. కుమారస్వామి కర్ణాటక సీఎం కావాలన్నారు. నాలుగైదు నెలల్లో ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభమవుతుందన్నారు.

చరిత్రలో నేటినిజం

(డిసెంబర్ 10 నటి సుజాత పుట్టిన రోజు...)

–రాధశ్రీ

సెల్:9494481210

సామాజిక మాధ్యమ దురలవాటులో యువ భారతం..!

('లోకల్ సర్కిల్స్' సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక ఆధారంగా)

కరోనా కల్లోలంలో విశ్వ మానవాళి జీవనశైలిలో పలు అనివార్య మార్పులు చోటు చేసుకున్నాయి. లాక్‌డౌన్లు, క్వారంటైన్లు, భౌతిక దూరాలు, పరిశుభ్రత పాఠాలు, ఆన్‌లౌన్ విద్యాబోధనలు, వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆచారాలు, ఆన్‌లైన్ జూమ్ సమావేశాలు మానవ జీవితంలో ప్రవేశించాయి. విద్యాలయాల మూసివేత, ఆన్‌లైన్ చదువులతో విద్యార్థి లోకం చేతికి సెల్‌ఫోన్ తనంత తానే వచ్చి పడింది. స్మార్ట్‌ఫోన్ అలవాటు కూడా లేని యువత అరచేతిలో వైకుంఠం వెలసింది. చరవాణి చమత్కారాలకు (మిత్రులతో ఛాటింగ్, వీడియోలు, గేమ్స్, సామాజిక మాధ్యమాలు లాంటివి) పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వర్గాల ప్రజలు అబ్బురపడడం, మొబైల్ అలవాటుకు బానిసలు కావడం మనకు తెలియకుండానే జరిగి పోయింది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల చేతికి స్మార్ట్‌ఫోన్ చేరడంతో ఆ చిన్నారులకు ఫోన్ వినియోగం దురలవాటుగా కూడా మారిందని తల్లితండ్రులు ఆందోళన పడే వరకు పరిస్థితులు దిగజారడం ప్రమాద హెచ్చరికగా గుర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు.

లోకల్ సర్కిల్స్ నివేదిక ముఖ్య అంశాలు:

భారత యువతలో మొబైల్ అలవాటు పట్ల దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించిన 'లోకల్ సర్కిల్స్' స్వచ్ఛంద సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పట్టణప్రాంత పిల్లలు, కౌమార దశ యువత(9-17 ఏండ్ల లోపు)లో దాదాపు 40 శాతం మంది స్మార్ట్‌ఫోన్ వినియోగాలకు బానిసలుగా మారారని తల్లితండ్రులు వెల్లడిస్తున్నారు. 9-13 ఏండ్ల పిల్లలు ప్రతి రోజు అధిక సమయం స్మార్ట్ ఫోన్ వాడుతున్నట్లు 55 శాతం పట్టణ తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు. 13-17 ఏండ్ల లోపు యువత సమయం దొరికిన ప్రతి క్షణం ఫోన్‌లో దూరుతున్నట్లు 71 శాతం పేరెంట్స్ భయపడుతూ విచారం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు(13-17 ఏండ్ల) రోజుకు 3 గంటలకు పైగా స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని 62 శాతం పేరెంట్స్ అంటున్నారు. 09-13 ఏండ్ల పిల్లలు రోజుకు 3 గంటలకు పైగా ఫోన్లను వాడుతున్నట్లు 49 శాతం తల్లితండ్రులు తెలుపుతున్నారు. పిల్లల్లో స్మార్ట్‌ఫోన్లను 35 శాతం, టాబ్స్‌ను 31 శాతం వాడుతున్నట్లు తేలింది. కోవిడ్-19 కాలంలో నిర్వహించిన ఆన్‌లైన్ బోధనలతో ప్రారంభమైన స్మార్ట్‌ఫోన్ వినియోగం నేడు దురలవాటుగా మారిందని వివరిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నీలి తెరల్లో మునిగిన యువత తమ లక్ష్యాలను, విద్యను మరిచి దారి తప్పే పరిస్థితులు దాపురించాయి. 9 ఏండ్ల చిన్నారులు కూడా సామాజిక మాధ్యమాల్లో దూరడం పరిస్థితుల గంభీరతను తెలియజేస్తున్నది.

స్మార్ట్‌ఫోన్ వాడకం దురలవాటుగా మారుతోందా ?

అధిక సమయం ఫోన్ వినియోగాలతో యువతలో నిద్రలేమి, చికాకు, ఒత్తిడి, నిరాశ, ఆందోళన, ఆత్మవిశ్వాస లోపం, ఏకాగ్రత సడలడం లాంటి పలు శారీరక మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేయడానికి కనీస వయస్సు 13 ఏండ్లు ఉంటున్నదని, దీనిని కనీసం 16 ఏండ్లకు పెంచాలని తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు. యువకులు, పెద్దలు రోజుకు 150 సార్ల వరకు ఫోన్లను ఓపెన్ చేస్తున్నారని, రానున్న రోజుల్లో సోషల్ మీడియా అడిక్షన్ (సామాజిక మాధ్యమ దురలవాటు) సంక్షోభం రావచ్చని తెలుపుతున్నారు. యూట్యూబ్, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్యర్, స్నాప్‌షాట్, ఇన్స్టాగ్రామ్, డిస్కార్డ్ లాంటి పదాలు పిల్లల నోట్లో ఊత పదాలుగా నానడం వింటున్నాం. సామాజిక మాధ్యమాల వినియోగానికి కనీస వయస్సును 13 నుంచి 15 ఏండ్ల వరకు పెంచడానికి ప్రభుత్వాలు నిబంధనలు తేవాలని 82 శాతం తల్లితండ్రులు కోరుతున్నారు. 13-17 ఏండ్ల యువత ఫోన్ దురవాటుకు లోనైనారని 80 శాతం, 09-13 ఏండ్ల లోపు పిల్లలు 87 శాతం స్మార్ట్ ఫోన్ దురలవాట్లకు లోనవుతున్నారని పేరెంట్స్ అభిప్రాయపడుతున్నారు. ఫోన్ దురలవాటుకు కారణాలుగా ఇంట్లో ఒకటి కన్న ఎక్కువ ఫోన్లు ఉండడంతో పాటు టాబ్‌ల సులభ అందుబాటు, సహచరుల ప్రభావం, ఆన్ పాఠాల కొనసాగింపు, తల్లితండ్రులు కూడా ఫోన్ దురలవాట్లకు గురికావడం లాంటివి గుర్తించబడ్డాయి.

దేశవ్యాప్తంగా 287 జిల్లాల్లో 65,000 మంది పౌరులను (67 శాతం పురుషులు, 33 శాతం మహిళలు) అభిప్రాయాలను సర్వేలో పొందుపరిచారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 51 శాతం మెట్రో నగరాల పౌరులు, 37 శాతం 2-టైయర్ జిల్లాలు, 12 శాతం 3-టైయర్ జిల్లాలు తీసుకోవడం జరిగింది. నేటి స్మార్ట్‌ఫోన్ భూమిని కుగ్రామంగా మార్చి దూరాలను చెరిపేసింది. అంతర్జాల విప్లవం డిజిటల్ వెలుగులను చిమ్ముతోంది. గూగులమ్మ ఒడి సమస్త జ్ఞాన బంధాగారంగా మారిపోయింది. విజ్ఞాన వినోదాల రుచులతో పాటు అభ్యంతరకర, అశ్లీల వీడియోలు/ఫోటోలు అడిగిందే తడవుగా చక్కర్లు కొడుతున్నాయి. నేటి స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనిషికి వరంగానే కాకుండా శాపంగా కూడా మారుతున్నది. ముఖ్యంగా నేటి చిన్నారులు ఫోన్/టాబ్ దుర్వినియోగంతో శారీరక మానసిక రుగ్మతలతో బ్రతుకులను విచ్ఛిన్నం చేసుకునే దుస్థితి దాపురించింది. పిల్లలకు ఫోన్ వాడకాన్ని క్రమబద్ధం చేయడం, క్రమశిక్షణను నేర్పడమనే గురుతర బాధ్యత తల్లితండ్రుల మీదనే అధికంగా ఉంటుందని నమ్మాలి. స్మార్ట్‌ఫోన్‌ను స్మార్ట్ అవసరాలకు మాత్రమే వాడే దిశలో నేటి చిన్నారులకు నచ్చజెప్పాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థి పరాజయం

గాంధీనగర్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదాన్ గధ్వీ పరాజయం పాలయ్యారు. సౌరాష్ట్రలోని ఖంబాలియా నుంచి పోటీచేసిన గధ్వీని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ములూ భాయ్ బేరా ఓడించారు. 1900 ఓట్ల పైచిలుకు తేడాతో ఆప్ సీఎం అభ్యర్థి ఓడిపోయారు.వాస్తవానికి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటుతామని, అధికారంలోకి వస్తామని కూడా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు బలంగా చెప్పారు. ఢిల్లీ మోడల్ చూసి ప్రజలు ఓటేస్తారని అరవింద్ కేజ్రీవాల్ తదితరులు ప్రచారం చేశారు. పంజాబ్ తరహా విజయం సాధిస్తామని మాన్ తదితరులు చెప్పారు. ఎగ్జిట్ పోల్స్ వచ్చాక కూడా మాన్ మాట్లాడుతూ గుజరాత్‌లో ఆప్ అద్భుతాలు చేయబోతుందన్నారు. తీరా చూస్తే ఫలితాల్లో ఆప్ చతికిలపడింది. పై పెచ్చు స్వయంగా ముఖ్యమంత్రి అభ్యర్థి కూడా ఓడిపోవడం కేజ్రీవాల్ జీర్ణించుకోలేకపోతున్నారు. పోటీ చేసిన చాలా చోట్ల అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. బీజేపీ విరాట్ స్వరూపం చూపిస్తుందని కేజ్రీవాల్ సహా ఆప్ నేతలెవ్వరూ అంచనా వేయలేకపోయారు. ఫలితాలు చూసి షాకవుతున్నారు.అటు హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో కూడా ఆప్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. అయితే ఎంసీడీలో మాత్రం ఆప్ సత్తా చాటగలిగింది. 250 వార్డులకు గానూ 134 స్థానాలు గెలుచుకుంది.

కుదిరితే మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కలసి ఉండాలి

- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు

అమరావతి డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ విభజనపై వైసీపీ ముఖ్య నేత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుదిరితే మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కలసి ఉండాలన్నదే తమ పార్టీ విధానమని హాట్ కామెంట్స్ చేశారు.

సమైక్య రాష్ట్రాన్ని వైసీపీనే గట్టిగా కోరుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. తాము ఎప్పుడూ ఉమ్మడి రాష్ట్రానికే మద్దతు ఇస్తామని తెలిపారు. కుదిరితే మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా కలిసి ఉండాలన్నదే తమ విధానమని హాట్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ కలవడానికి ఏ వేదిక దొరికినా తమ పార్టీ తమ ప్రభుత్వం దానికే ఓటు వేస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కానీ ఇప్పుడది సాధ్యమయ్యే పనేనా అని సజ్జల వ్యాఖ్యానించారు.

తాజాగా రాజమండ్రి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే జగన్నే ఉండవల్లి అరుణ్ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. సీఎం జగన్ ఏపీ ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని.. రాష్ట్ర ప్రయోజనాలను వదిలేశారని.. ఇలా అయితే జగన్ రాజకీయంగా గట్టి దెబ్బతినడం ఖాయమని ఉండవల్లి అరుణ్కుమార్ డిసెంబర్ 7న సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.అంతేకాకుండా రాష్ట్ర విభజన గురించి వదిలేయండని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఉండవల్లి ఆరోపించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ అఫిడివిట్ వేశారని నిలదీశారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడటానికి జగన్ ఎందుకు భయపడుతున్నారని ఉండవల్లి ప్రశ్నించారు. పోరాటం చేసే జగన్ ముఖ్యమంత్రి అయ్యారని ఇప్పుడు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ కోసం పోరాటం చేయకపోతే జగన్ రాజకీయ జీవితం ఇంతటితో ముగిసినట్లేనని అన్నారు.ఈ నేపథ్యంలో ఉండవల్లి అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన సజ్జల.. జగన్ ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే పోరాడుతున్నారన్నారు. అందుకోసం వచ్చిన ఏ అవకాశాన్నీ తాము వదులుకోబోమన్నారు.

ట్రాన్స్‌విమెన్ టీచర్ తొలగించిన ఘటనపై తీవ్రంగా స్పందించిన మహిళా కమిషన్

లఖీంపూర్ ఖేరి డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ట్రాన్స్‌విమెన్ టీచర్‌ను విధుల నుంచి తొలగించిన ఘటనపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలంటూ చీఫ్ సెక్రటరీకి లేఖ రాసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీలో జరిగిందీ ఘటన. టీచర్ లింగమార్పిడి మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో స్కూలు యాజమాన్యం ఆమెను విధుల నుంచి తొలగించినట్టు ఆరోపణలున్నాయి.

విషయం కాస్తా జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రేఖా శర్మ దృష్టికి రావడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. వెంటనే యూపీ ముఖ్య కార్యదర్శికి లేఖ రాస్తూ ఈ ఘటనపై విచారణ జరిపించాలని ఆదేశించారు. బాధిత ట్రాన్స్‌విమెన్‌పై స్కూలు అధికారులు చేసిన ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకున్నదీ వారం రోజుల్లో తమకు తెలియజేయాలని ఆదేశించారు. లేఖ కాపీని లఖీంపూర్ ఖేరీ కలెక్టర్‌కు కూడా పంపారు.మరోవైపు, ట్రాన్స్ విమెన్ కారణంగానే టీచర్‌ను విధుల నుంచి తొలగించినట్టు వచ్చిన ఆరోపణలను స్కూలు యాజమాన్యం ఖండించింది. విధుల్లో ఆమె అసమర్థత కారణంగానే తొలగించినట్టు పేర్కొంది. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తులపై వివక్షను రూపుమాపడంతోపాటు, వారికి కూడా అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలను కల్పించేందుకు కేంద్రం 2019లో లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టాన్ని తీసుకొచ్చింది.

పార్లమెంట్ శీతకాల సమావేశాల ఆరంభంలో రాజ్యసభను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9పార్లమెంట్ శీతకాల సమావేశాలు ఈ రోజు నుండి ఆరంభం అవుతున్న సందర్భం లో ఉప రాష్ట్రపతి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎగువ సభ లోకి స్వాగతం చెప్పారు. అంతేకాకుండా, ప్రధాన మంత్రి రాజ్య సభ ను ఉద్దేశించి ప్రసంగించారు కూడాను.

దేశ ప్రజలు అందరి తరపున, అలాగే పార్లమెంటు లో సభ్యులు గా ఉన్న వారందరి పక్షాన భారతదేశం యొక్క ఉప రాష్ట్రపతి మరియు రాజ్య సభ యొక్క చైర్ మన్ శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ కు అభినందనల ను వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు.

దేశ ఉప రాష్ట్రపతి తాలూకు ప్రతిష్టాత్మకమైనటువంటి పదవి ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఆ పదవే లక్షల కొద్దీ జనుల లో ప్రేరణ ను కలిగించేటటువంటి ఒక మాధ్యం అని అభివర్ణించారు.

రాజ్య సభ చైర్ మన్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ రోజు న సాయుధ దళాల పతాక దినం కూడా అయినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. సభ లోని సభ్యులు అందరి పక్షాన ప్రధాన మంత్రి సాయుధ దళాల కు ప్రణామాన్ని ఆచరించారు. ఉప రాష్ట్రపతి జన్మస్థలం అయిన ఝుంఝునూ ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, దేశ ప్రజల కు సేవ చేసే దిశ లో ఝుంఝునూ కు చెందిన అనేక కుటుంబాలు ఒక పురోగామి భూమిక ను పోషించాయి అని అభివర్ణించారు. రైతుల తో, జవానుల తో ఉప రాష్ట్రపతి కి ఉన్న సన్నిహితమైన అనుబంధాన్ని గురించి ఆయన ప్రముఖం గా ప్రకటిస్తూ, "మన ఉప రాష్ట్రపతి గారు ఒక రైతు బిడ్డ; అంతేకాదు, ఆయన చదువుకున్నది ఒక సైనిక పాఠశాల లో. ఈ కారణం గా కిసానుల తో, జవానుల తో ఆయన కు సన్నిహితమైన అనుబంధం ఉంది" అని వెల్లడించారు.

భారతదేశం రెండు మహత్తరమైన ఘట్టాల కు సాక్షిభూతం గా నిలచినటువంటి కాలం లో ఉప రాష్ట్రపతి కి పార్లమెంట్ ఎగువ సభ స్వాగతం పలుకుతున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం తాలూకు అమృత కాలం లోకి అడుగుపెట్టింది. అంతేకాక జి20 శిఖర సమ్మేళనాని కి ఆతిథేయి గా ఉండేటటువంటి మరియు ఆ శిఖర సమ్మేళనాని కి అధ్యక్షత ను వహించేటటువంటి ప్రతిష్టాత్మకమైన అవకాశాన్ని కూడా దక్కించుకొంది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం రాబోయే రోజుల లో న్యూ ఇండియా యొక్క అభివృద్ధి తాలూకు ఒక కొత్త యుగాన్ని ఆవిష్కరించడం తో పాటుగా ప్రపంచం ఏ దిశ లో పయనించాలి అనేది ఖరారు చేయడం లో ఒక ముఖ్య పాత్ర ను కూడా పోషించనుంది అని ఆయన అన్నారు. "ఈ యాత్ర లో మన ప్రజాస్వామ్యాని కి, మన పార్లమెంటు కు మరియు మన పార్లమెంటరీ వ్యవస్థ కు ఒక కీలకమైన పాత్ర ఉంటుంది'' అని ఆయన అన్నారు.

ఉప రాష్ట్రపతి పదవీ కాలం ఈ రోజు న రాజ్య సభ చైర్ మన్ గా లాంఛనప్రాయం గా మొదలవుతోంది అనే విషయాన్ని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, సామాన్య మానవుని కి ఆందోళనకరం గా మారే అంశాల తో ఎగువ సభ భుజస్కంధాల పైన నిలిపిన బాధ్యత కు అనుబంధం ఉందన్న సంగతి ని తెలియజేశారు. "ఈ కాలం లో భారతదేశం తన యొక్క బాధ్యత లు ఏమిటి అనేది అర్థం చేసుకొని మరి ఆ బాధ్యతల ను నిర్వర్తిస్తుంది" అని కూడా ఆయన అన్నారు. భారతదేశం లో ప్రతిష్టాత్మకమైన ఆదివాసీ సమాజం రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మూ రూపం లో ఈ ముఖ్యమైన దశ లో దేశాని కి మార్గాన్ని చూపుతున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆదరణ కు నోచుకోకుండా నిలచిపోయిన సముదాయం లోని వ్యక్తి అయినప్పటికీ పూర్వ రాష్ట్రపతి శ్రీ రాం నాథ్ కోవింద్ దేశం లో శిఖర సమానమైన పదవి ని అందుకొన్నారు అనే విషయాన్ని కూడా ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ప్రస్తావించారు.

అధ్యక్ష పీఠం పట్ల ఆదరణయుక్త భావన ను ప్రధాన మంత్రి వ్యక్తం చేస్తూ, "ఒక వ్యక్తి వద్ద అన్ని వనరులు ఉంటే చాలదు, ఆ వ్యక్తి అభ్యసనశీలి మరియు గ్రహణ శక్తి కలిగిన వ్యక్తి కూడా అయి ఉంటేనే ఏదైనా సాధించగలుగుతారు అని చెప్పుకోవడానికి మీ జీవనమే నిదర్శన గా ఉంది" అన్నారు. ఒక సీనియర్ లాయరు గా మూడు దశాబ్దాల కు పైగా అనుభవం ఉప రాష్ట్రపతి కి ఉందనే సంగతి ని ప్రధాన మంత్రి శ్రోతల దృష్టి కి తీసుకు వస్తూ, ఆయన ఈ సభ లో ఉన్నప్పటికీ న్యాయస్థానాన్ని మరచిపోజాలరు; ఇలా ఎందుకు చెప్తున్నాను అంటే రాజ్య సభ లో ఉన్న చాలా మంది ఆయన తో సుప్రీం కోర్టు లో భేటీ అయిన అటువంటి వారే అని ప్రధాన మంత్రి సరదా గా వ్యాఖ్యానించారు. "మీరు కూడాను ఎమ్ఎల్ఎ మొదలుకొని ఎమ్ పి, కేంద్ర మంత్రి, ఇంకా గవర్నర్ గా కూడా పని చేశారు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ భూమిక లు అన్నిటికి ఉన్న ఒక ఉమ్మడి అంశం ఏది అంటే గనుక అది దేశం మరియు ప్రజాస్వామిక విలువల అభివృద్ధి కి ఆయన లో ఉన్నటువంటి సమర్పణ భావం అనేదే అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల లో శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ 75 శాతం ఓట్ల ను రాబట్టుకొన్న సంగతి ని కూడా ప్రధాన మంత్రి గుర్తుకు తీసుకు వస్తూ, అది ఆయన అంటే ప్రతి ఒక్కరి లో ఉన్న స్నేహ భావన కు రుజువు అని పేర్కొన్నారు. "దారి చూపడం అనేది నాయకత్వం తాలూకు సినలైన నిర్వచనం. అంతేకాదు, అది రాజ్య సభ పరంగా చూసినప్పుడు మరింత ముఖ్యమైన విషయం అవుతుంది. దీనికి కారణం ప్రజాస్వామ్యయుక్త నిర్ణయాల ను మరింత పరిణతి ని ప్రదర్శించే రీతి లో ముందుకు తీసుకు పోవలసిన బాధ్యత ఈ సభ కు ఉండడమే." అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

సభ యొక్క గౌరవాన్ని కాపాడడం తో పాటు మరింతగా పెంపు చేయవలసిన బాధ్యత కూడా ఈ సభ లోని సభ్యుల కు ఉంది అని ప్రధాన మంత్రి సూచిస్తూ, దేశం యొక్క ఘనమైనటువంటి ప్రజాస్వామిక వారసత్వాన్ని ఈ సభ నిలబెడుతూ వచ్చింది. అంతేకాదు, ప్రజాస్వామ్యాని కి బలం గా కూడా ఈ సభ ఉంది అన్నారు. పూర్వం ప్రధానులు గా జాతి కి సేవల ను అందించిన ఎంతో మంది ఏదో ఒక కాలం లో రాజ్య సభ లో సభ్యులు గా ఉన్నటువంటి వారే అనే విషయాన్ని కూడా ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. ఉప రాష్ట్రపతి యొక్క మార్గదర్శకత్వం లో ఈ సభ ఈ యొక్క వారసత్వాన్ని మరియు ఈ యొక్క గౌరవాన్ని ముందుకు తీసుకు పోగలదు అంటూ ప్రధాన మంత్రి సభ్యుల కు హామీ ని ఇచ్చారు. "సభ లో జరిగే గంభీరమైన ప్రజాస్వామ్య యుక్త చర్చోపచర్చలు 'ప్రజాస్వామ్యాని కి జనని భారతదేశం' అని గర్వం గా చెప్పుకొనే మన కు ఇతోధిక శక్తి ని అందిస్తుంది" అని ఆయన అన్నారు.

పూర్వ ఉప రాష్ట్రపతి మరియు పూర్వ చైర్ మన్ పలికిన పదబంధాలు మరియు ప్రాస లు సభ్యుల కు సంతోషాన్ని కలిగించడంతో పాటు నవ్వుల ను కూడా పంచాయి అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించే సమయం లో జ్ఞాపకాని కి తెచ్చుకొన్నారు. "మీ చమత్కార భరిత స్వభావం ఈ లోటు ను ఎన్నటికీ పట్టి చూపనీయదు, మరి మీరు సభ కు ఈ యొక్క మేలు ను అందించడాన్ని తప్పక కొనసాగిస్తారనే నేను నమ్ముతున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు.

క్రిస్మస్ వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో హోంమంత్రి మహమూద్ అలీ తో కలిసి క్రిస్మస్ వేడుకల నిర్వహణ పై నగరంలోని ఓఆఅ లు, ఓఎం లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు అన్ని పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. క్రిస్మస్ ను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలనే ఆలోచనతో పేదలకు ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్ లు (దుస్తులు) పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒఃస్టేడియం లో విందును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ విందుకు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా ఒక్కో నియోజకవర్గ పరిధిలో 8 ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆయా నియోజకవర్గ ఓఎం లతో సహకారంతో చర్చి కమిటీ ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించి డిన్నర్, గిఫ్ట్ ప్యాక్ ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో ప్రాంతానికి 500 చొప్పున గిఫ్ట్ ప్యాక్ లు, డిన్నర్ నిర్వహణ కోసం ఒక లక్ష రూపాయలు చొప్పున అందించనున్నట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని పండుగలకు ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని వివరించారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని చెప్పారు. ఓఎం ల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా ఒఃస్టేడియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే విందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఓఎం, ఓఆఅ లకు అందజేయాలని, వాటిని ఆయా నియోజకవర్గాల పరిధిలోని చర్చి కమిటీల ప్రతినిధులకు అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, పండుగలు గొప్పగా జరుపుకోవాలనేది ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచన, ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలి ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు, ఓఆఅ లు స్టీఫెన్ సన్, సురభి వాణి దేవి, హసన్ జాఫ్రీ, ఓఎం లు మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, కౌసర్ మొహినోద్దిన్, మాఇచిఎఅ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఓఆ కాంతి వెస్లీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మహిళలకు బ్యూటిషన్ కోర్స్‌లో ఉచితంగా శిక్షణ

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రోషిని ఫౌండేషన్ మహిళలకోసం ఓ సువర్ణావకాశాన్ని ప్రకటిం చింది. రోషిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ మహిళలకు ఉచితంగా బ్యూటిషన్ కోర్స్ లో శిక్షణ పడినట్లు రోషిని ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్.కె ఖాతూన్ తెలిపారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఎస్సీ మహిళలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తులు చేసుకొని వారు ఈనెల 10వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.వివరాలకు 9 7 0 4 5 60780 నెంబర్ ను సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బిజెపి నేత రవిప్రసాద్ గౌడ్‌ను కలిసిన వాణి రెడ్డి



హైద్రాబాద్ డిసెంబర్ 9.(ఎక్స్ ప్రెస్ న్యూస్);బిసి ఐక్య వేదిక ఈబిసి గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షు రాలిగా నియమితులైన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రవి ప్రసాద్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ లను ఈబిసి గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షు రాలు వాణి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బిసి ల నినాదం తో జాతీయ స్థాయి లో తనకంటూ గుర్తిము పొందిన రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నాయకత్వం లోని బిసి ఐక్య వేదిక ఈబిసి గ్రేటర్ అధ్యక్షు రాలిగా నియమించ బడటం అభినందనీయమని అన్నారు.వాణి రెడ్డి కి మంచి రాజకీయ భవిషత్ ఉందన్న ఆశా భావాన్ని వ్యక్తం

తమ్ముడి బాటలో అన్న.. త్వరలోనే బీజేపీ గూటికి వెంకట రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ఫైర్ బ్రాండ్.. ప్రస్తుతం ఎంపీగా ఉన్న కోమటి రెడ్డి వెంకట రెడ్డి పార్టీ మార్పు ఖాయమైంది. త్వరలోనే ఆయన కూడా.. తమ్ముడి బాటలో బీజేపీ గూటికి చేరుకోవడం నిజమేనని తెలుస్తోంది. తాజాగా కోమటిరెడ్డి వెంకట రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఆయన జంప్ చేస్తారన్న వార్తలకు బలం చూకూర్చాయి. ఒక టి.. తాను ప్రస్తుతానికి రాజకీయాలకు దూరంగా ఉన్నానని వ్యాఖ్యానించారు.రెండు.. వచ్చే ఎన్నికలకు నెల రోజుల ముందు పార్టీ మార్పుపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. దీనిని బట్టి.. కోమటి రెడ్డి పార్టీ మార్పు ఖాయమని అటున్నారు పరిశీలకులు. కొన్నాళ్లుగా కాంగ్రెస్లో తీవ్ర అస మ్మతి వాదిగా ఉన్న వెంకట రెడ్డి ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ అనుకూలంగా.. వ్యవహరించారనే టాక్ ఉంది. తన తమ్ముడి కోసం అంటూ.. ఆయన నియోజకవర్గంలో కొందరికి ఫోన్లు చేయడం కలకలం రేపింది.ఇక ఎన్నికల సమయంలో స్టార్ క్యాంపెయినర్గా ఉన్న కోమటిరెడ్డి.. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిపోవ డం.. కూడా కాంగ్రెస్ను తీవ్రస్థాయిలో దెబ్బతీసింది. పార్టీలో ఉంటూనే..ఆ పార్టీ ఇచ్చిన పదవులు అనుభవిస్తూనే పార్టీకి వ్యతిరేకంగా చక్రం తిప్పిన నాయకుడిగా ఆయన పేరుతెచ్చుకున్నారు.అయినా.. అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోలేదు. ఎందుకంటే.. ఉన్న కీలక నాయకులు పోతే ఎలా అని అనుకుందో ఏమో!అయితే.. ఇక ఇప్పుడు తనకు కాంగ్రెస్కు సంబంధం లేదని కోమటిరెడ్డి తేల్చి చెప్పారు. తాను రాజకీయా లకు దూరంగా ఉన్నానని ప్రకటించారు. అంటే దాదాపు ఆయన కాంగ్రెస్తో కటీఫ్ చేసుకున్నానని చెప్పక నే చెప్పారు.పోనీ.. పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉన్నారా? అంటే.. అదీ లేదు. ఎంపీగా కొనసాగుతూ నే.. వచ్చే ఎన్నికలకు ముందు నెలలో తాను ఏ పార్టీలోకి చేరేదీ చెబుతారట. అంటే.. మొత్తంగా ఇప్పటికే తన ఫ్యూచర్ పాలిటిక్స్ను నిర్ణయించుకున్నారు. కానీ ఈ దోబూచులు ఎందుకు? అనేది ప్రశ్న.

కూడంకుళంలోని అణు విద్యుత్ ప్లాంటులో తలా 1000 మెగావాట్ల సామర్థ్యంగల

న్యూఢిల్లీ, డిసెంబర్ 9కూడంకుళంలోని అణువిద్యుత్ కేంద్రంలో చెరో 1000 మెగావాట్ల సామర్థ్యంగల 1, 2 యూనిట్లు ఇప్పటికే పనిచేస్తుండగా, ఇదేతరహాలో తలా 1,000 మెగావాట్ల సామర్థ్యంతో మరో నాలుగు యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని కేంద్ర శాస్త్ర-సాంకేతిక, భూవిజ్ఞాన, పీఎంవో-ప్రజా సమస్యలు-పెన్షన్లు, అణుశక్తి-అంతరిక్ష శాఖల సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. నిర్మాణంలోగల నాలుగు యూనిట్లను ప్రగతిశీలంగా 2027కల్లా పూర్తిచేస్తే కూడంకుళం అణువిద్యుత్ కేంద్రం 6000 మెగావాట్ల పూర్తి సామర్థ్యంతో ఉత్పాదన చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ మేరకు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబుగా చేసిన ప్రకటనలో- కూడంకుళం ప్రాజెక్టు అంచనా స్థాపిత సామర్థ్యం 6000 మెగావాట్లు కాగా, ఇందులో ఒక్కొక్కటి 1000 మెగావాట్ల సామర్థ్యంగల ఆరు అణు విద్యుత్ రియాక్టర్లున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. వీటిలో తొలి రెండు యూనిట్లు అంటే 'కెకెఎన్పీపీ-1, 2' (2చీ1000 మె.వా.) పనిచేస్తుండగా, మిగిలిన నాలుగూ- 'కెకెఎన్పీపీ-3, 4 (2చీ1000 ఓచి), 'కెకెఎన్పీపీ-5, 6 (2చీ1000 ఓచి) ఇంకా పూర్తికావాల్సి ఉంది.

అణు విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తయ్యే విద్యుత్తు (కూడంకుళం అణువిద్యుత్ ప్లాంట్సహా)ను కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ ఈ ప్రాంతంలోని వివిధ లబ్ధిదారు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ఎప్పటికప్పుడు కేటాయిస్తుంది.

కాగా- 'కెకెఎన్పీపీ-1, 2' (2చీ1000 మె.వా.)ల నుంచి ఏ రాష్ట్రానికీ కేటాయించని విద్యుత్తు నుంచి కేరళకు 266 మెగావాట్లు స్థిరంగా దక్కుతోంది. ప్రస్తుతం (ఎవరికీ కేటాయించనిది సహా) కేరళ రాష్ట్రం 'కెకెఎన్పీపీ-1 నుంచి 13.48 శాతం, 'కెకెఎన్పీపీ-2 నుంచి 13.30 శాతం వంతున విద్యుత్ కేటాయింపు పొందుతోంది. ఈ నేపథ్యంలో నిర్మాణంలోగల 'కెకెఎన్పీపీ-3, 4తోపాటు 'కెకెఎన్పీపీ-5, 6 యూనిట్ల నుంచి విద్యుత్ కేటాయింపుపై కేంద్ర విద్యుత్ శాఖ తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుని, సమాచారమిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

తాలిబన్ 'మార్క్' పాలన.. తొలిసారి బహిరంగంగా ఉరి..!

ఆఫ్ఘనిస్తాన్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కొన్ని నెలలుగా ఆఫ్ఘనిస్తాన్ లో అరాచక పాలన రాజ్యమేలుతోంది.తాలిబన్లు పాలన పేరుతో అనేక ఆంక్షలు విధిస్తున్నారు. గత 20 ఏళ్ల కింద తాలిబన్లు ఎలాంటి అరాచక పాలన కొనసాగించారో అదే పాలనకు ప్రస్తుతం శ్రీకారం చుట్టారు. ఆఫ్ఘన్ లోని మహిళలకు స్వేచ్ఛగా తిరిగే హక్కు కూడా లేకుండా పోయింది. క్రమంగా వారంతా చదువులకు.. ఉద్యోగాలకు దూరమవుతున్నారు.ఆఫ్ఘన్లో ఆడ పిల్లలకు ఆరో తరగతి తర్వాత విద్యను నిషేధించారు. మహిళలు ఒంటరి ప్రయాణాలు చేయరాదని.. మీడియా సంస్థల్లో పని చేయకూడదని ఇటీవల హుకుం జారీ చేశారు.

ఆ తర్వాత స్త్రీలు బయటకు వెళ్లాలంటే బురఖా.. ఇస్లామిక్ స్కార్ఫ్ తప్పనిసరి ధరించాలని.. జిమ్.. పార్కులకు వెళ్లరాదని ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.తమ ఆదేశాలను ఎవరైనా ధిక్కరిస్తే కఠినమైన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. ఎవరైనా ఎదిరిస్తే నిర్దాక్షిణ్యంగా కాల్చి వేస్తుండటంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని అక్కడి ప్రజలు జీవిస్తున్నారు.అఫ్ఘనిస్తాన్లో తిరుగుబాటును పూర్తి చేసిన అణిచివేసిన తాలిబన్లు తమదైన శైలిలో శిక్షలను సైతం అమలు చేస్తున్నారు. తాలిబాన్ పాలనలో తొలిసారి అధికారికంగా బహిరంగ ఉరి శిక్షను తాజాగా అమలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆ దేశ ప్రధాన న్యాయమూర్తి.. ఉప ప్రధాని సహా మంత్రులు కూడా హాజరు కావడం గమనార్హం.2017లో ఓ వ్యక్తిని పొడిచి చంపాడనే కారణంతో నిందితుడికి తాలిబన్లు బహిరంగ ఉరి శిక్షను విధించారు. కాగా 1996-2001 మధ్య తాలిబన్లు అధికారంలో ఉన్నప్పుడు నిందితులను బహిరంగంగా రాళ్లతో కొట్టి చంపేవారు. ఇప్పుడు రాళ్లతో కాకుండా ఉరితో సరిపెట్టారు అంతే తేడా..! ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా తన బలగాలను గతేడాది చివర్లో ఉ పసంహరించుకుంది. ఇదే అదనుగా తాలిబన్లు ఆ దేశాన్ని ఆక్రమించుకున్నారు. నాటి ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని కూలగొట్టి తాలిబన్లు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.



భవిష్యత్తు మహమ్మారి వ్యాధుల నిరోధానికి టీకా అభివృద్ధి!

న్యూఢిల్లీ, డిసెంబర్ 9భవిష్యత్తులో ఎదురయ్యే అంటువ్యాధి మహమ్మారులను నిరోధించే లక్ష్యంతో టీకా రూపకల్పన, బట్వాడా కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేయడానికి భారతదేశం పరిశోధన, అభివృద్ధి రంగంలో గణనీయమైన పెట్టుబడి పెడుతుందని కేంద్ర సైన్స్-టెక్నాలజీ శాఖ (స్వతంత్ర హోదా) సహాయ మంత్రి, డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. "భవిష్యత్ అంటువ్యాధుల నిరోధం కోసం సంసిద్ధత: సి.ఇ.పి.ఐ. వంద రోజుల టీకా సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం సిద్ధమేనా?'' అనే అంశంపై 2రోజుల అంతర్జాతీయ సమావేశం సందర్భంగా ఒక సందేశమిస్తూ కేంద్రమంత్రి ఈ విషయం చెప్పారు. కోవిడ్-19 వైరస్ గురించిన విషయాలను వెలికితీసే ప్రయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయని, ఇందుకు సంబంధించి సమూనాల రూపకల్పనకు, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు తగిన పెట్టుబడి పెట్టడానికి భారతదేశం సంసిద్ధంగా ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. 2022, డిసెంబర్ 5, 6 తేదీల్లో ఈ సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర సైన్స్-టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర బయోటెక్నాలజీ శాఖ (డి.బి.టి.) ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఫరీదాబాద్లోని ట్రాన్సలేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (టి.హెచ్.ఎస్.టి.ఐ.) ఆవరణలోని ఎన్.సి.ఆర్. బయోటెక్ సైన్స్ క్లస్టర్లో ఈ సమావేశాన్ని నిర్వహించారు.

మహమ్మారివంటి అంటువ్యాధుల నిరోధానికి దీటుగా ప్రతిస్పందించడంలో కేంద్ర బయోటెక్నాలజీ శాఖ ఇప్పటివరకూ ఎంతో కృషి చేసిందని, కోవిడ్-9 వైరస్ వ్యాప్తితో ఎదురయ్యే ముప్పును అరికట్టడానికి ఎన్నో అపూర్వమైన చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ఇందుకు బయోటెక్నాలజీ శాఖ పరిధిలోని14 స్వయంప్రతిపత్తి సంస్థలు, ట్రాన్సలేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (టి.హెచ్.ఎస్.టి.ఐ.) నాయకత్వంలో కృషి చేశాయని అన్నారు. వైరస్ బాధితులు, రోగుల చికిత్సలో తగిన ఏర్పాట్లను సత్వరం కల్పించేందుకు, జీవకణాల్లో రోగనిరోధక ప్రతిస్పందనను అభివృద్ధి చేసేందుకు ఇది దోహదపడిందని అన్నారు. టీకా అభివృద్ధికి అవసరమైన జంతు అధ్యయనాలకు, భారతదేశపు మొట్టమొదటి డి.ఎన్.ఎ.-ప్రొటీన్ సబ్యూనిట్ వ్యాక్సిన్ అయిన కోర్బెవాక్స్ను రూపకల్పన చేసేందుకు ఇది టీకా పరిశ్రమకు తగిన మద్దతు ఇచ్చిందన్నారు.

భవిష్యత్తులో ఎలాంటి మహమ్మారి వ్యాధుల ముప్పునైనా ఎదుర్కొనేందుకు వీలుగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవడానికి ఇటీవలి కోవిడ్-19 తక్షణ మేల్కొలుపు పిలుపునిచ్చిందని, భవిష్యత్ సన్నద్ధత కోసం దేశం చేపట్టే టీకా అభివృద్ధి కార్యక్రమానికి బయోటెక్నాలజీ శాఖ, టి.హెచ్.ఎస్.ఐ.టి. నాయకత్వం వహించడం సమయోచితమని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు.

ముందు కాలంలో రాబోయే అంటు వ్యాధుల నిరోధానికి వ్యాక్సిన్ అభివృద్ధి, సంబంధిత అంశాలను ముఖ్యంగా చర్చించడానికి విద్యాసంస్థలు, పరిశ్రమలు, నియంత్రణ సంస్థలకు చెందిన సారథులు, నిపుణులను ఒకచోట చేర్చేందుకు ఈ రెండు రోజుల సమావేశం దోహదపడింది. మహమ్మారి వ్యాధుల నిరోధానికి సంబంధించిన సంసిద్ధత కోసం ప్రత్యేకించి దక్షిణాది ప్రపంచం కోసం ఒక విధాన వ్యవస్థను అందించడంలో భారతదేశం ముందువరసలో ఉంటుందని ఆయన అన్నారు. సంబంధిత జాతీయ నియంత్రణ ప్రక్రియలను అంతర్జాతీయ ప్రక్రియలతో విలీనం చేయడం, భారీ ఎత్తున ఉత్పత్తికి వీలుగా తయారీ సామర్థ్యాన్ని పెంచడం, వనరులను సమీకరించడం వంటి విషయాల్లో దేశం తగిన కృషి చేస్తుందన్నారు. మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, బయోటెక్నాలజీ పరిశ్రమకు బలాన్ని సమీకరించడానికి, మన ఆర్థిక వ్యవస్థకు 80 బిలియన్ డాలర్లకు మించి ఎదిగేలా తగిన మద్దతు ఇవ్వడానికి కూడా ఇది దోహదపడుతుందని అన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర బయోటక్నాలజీ శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే మాట్లాడుతూ, తయారీ రంగాన్ని, బయో-తయారీ ప్రక్రియను మెరుగుపరచడంలో ఔత్సాహిక క్రియాశీలతను, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి తమ శాఖ ఎంతో నిబద్ధతతో పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. టీకా సంసిద్ధత అనే ప్రక్రియ సంక్లిష్టమైనదని, ఈ విషయంలో సులభతరమైన శాస్త్రీయ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు తమ శాఖ మరింత కృషి చేస్తుందని ఆయన తెలిపారు. డెంగ్యూ, చికున్గున్యా, క్షయ తదితర వైరల్/బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోగల సమకాలిక వ్యవస్థ అవసరమని, వ్యాక్సిన్, వ్యాధి నిర్ధారణ, వ్యాధిని నయం చేసే విధానాల్లో మరింత చురుకైన పరిష్కారాన్ని ఇది త్వరగా తీసుకువస్తుందని అన్నారు.

టి.హెచ్.ఎస్.టి.ఐ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రమోద్ గార్గ్ మాట్లాడుతూ, పరిశోధన, అభివృద్ధి ప్రక్రియల్లో తమ సంస్థ కృషిని ప్రధానంగా ప్రస్తావించారు. కోవిడ్-19, క్షయ, డెంగ్యూ మొదలైన అంటు వ్యాధులపై క్లినికల్ పరిశోధనలు, టీకా ప్రభావ అధ్యయనాలు, పాన్-హాస్పిటల్ వ్యవస్థ అధ్యయనాలు, రోగనిర్ధారణ పద్ధతులు, అంతర్గత వ్యాక్సిన్ అభివృద్ధి పరిశోధనల గురించి డాక్టర్ ప్రమోద్ గార్గ్ క్లుప్తంగా వివరించారు. క్లినికల్ రీసెర్చ్ ప్రోగ్రామ్లో కొత్తగా ఎం.ఎస్.సి. కోర్సు ప్రారంభించినట్టు చెప్పారు. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం చాలా అవసరమని ప్రమోద్ గార్గ్ అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక రంగం సహకారంతో పాన్ బీటా కరోనా వ్యాక్సిన్ను రూపకల్పన చేయడంలో సహకారం కోసం టి.హెచ్.ఎస్.టి.ఐ. ఇటీవల సి.ఇ.పి.ఐ. నుంచి 12 మిలియన్ల అమెరికన్ డాలర్ల నిధులను పొందిందని ఆయన తెలియజేశారు.

భారత ప్రభుత్వ వైజ్ఞానిక వ్యవహారాల మాజీ ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ కె. విజయ్ రాఘవన్ ఈ సమావేశంలో ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సి.ఇ.పి.ఐ. 100 రోజుల వ్యాక్సీన్ ఛాలెంజ్ ద్వారా ఎదురయ్యే సవాళ్లు, ప్రజారోగ్య సమాచారం, డేటా ఫ్లో సిస్టమ్స్, వ్యాక్సిన్ వేదికలు, ప్రీ క్లినికల్ సౌకర్యాలు, జంతు ప్రయోగాలు, నియంత్రణ వ్యవస్థ, అమలు వ్యవస్థ,.. ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రక్రియలను సూచించడంలో నిధుల పాత్ర ఎంతో ఉంటుందని ఆయన అన్నారు. కరోనా వైరస్కు బలమైన ఇమ్యునోజెనిక్ స్పైక్ ప్రొటీన్ యాంటిజెన్ని కలిగి ఉండటం మన అదృష్టమే కావచ్చని, అయితే, ఇతర అంటువ్యాధుల వ్యాప్తి విషయంలో అలా ఉండకపోవచ్చని ఆయన హెచ్చరించారు. అందువల్ల, 100 రోజుల సవాలును సాధించడానికి స్థిరమైన, ఆర్థికంగా లాభదాయకమైన వ్యవస్థకు రూపకల్పన చేయడం చాలా కీలకమని ఆయన అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ.) ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్ మాట్లాడుతూ, భారతదేశానికి ముఖ్యంగా ఎదురయ్యే వ్యాధుల నిరోధం కోసం తగిన కార్యాచరణ ప్రణాళికలను, ప్రొఫైల్ను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. వైరస్ బాధిత కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి, వ్యాక్సిన్ అభివృద్ధి ప్రక్రియలో భాగంగా ఈ కుటుంబాల నుంచి ప్రోటోటైప్లను ఎంచుకోవడానికి డబ్ల్యు.హెచ్.ఒ. ఒక కమిటీని ఏర్పాటు చేసిందని ఆమె పేర్కొన్నారు.

వివిధ అధ్యయన, పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, నియంత్రణ సంస్థలకు చెందిన నిపుణులు ఈ సమావేశానికి హాజరయ్యారు. నెదర్లాండ్స్కు చెందిన లైడెన్ విశ్వవిద్యాలయం, వైద్య కేంద్రం, అమెరికాకు చెందిన ఎమోరీ విశ్వవిద్యాలయం, ఎమాఇ బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐ.ఐ.ఎస్.సి.), వేలూరుకు చెందిన క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సి.ఎం.సి.), టి.హెచ్.ఎస్.టి.ఐ., భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐ.సి.ఎం.ఆర్.), ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ.), సి.ఇ.పి.ఐ., సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, జైడస్ లైఫ్ సైన్సెస్ సంస్థ, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ప్రేమాస్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, బయోలాజికల్ ఇ. ప్రైవేట్ లిమిటెడ్, పనాసియా బయోటెక్ లిమిటెడ్, జెన్నోవా బయోఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ వంటి సంస్థల నిపుణులు, ముఖ్య ప్రతినిధులు తమ పరిశోధనాంశాలను ఈ సమావేశంలో సమర్పించారు.

రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ రిజర్వేషన్

-ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై తెలంగాణా ప్రభుత్వం వెంటనే తెల్చుకోవాలి -

-తెలంగాణ బీసీ నిరుద్యోగుల పాలిట శాపంలా ఆంధ్ర ప్రాంతపు 26 కులాలు

-బీసీ రాజ్యాధికార సాధన సమితి కన్వీనర్ దాసు సురేష్

హైదరాబాద్, డిసెంబర్ 9 రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను అమలును ఆపడమా లేక బీసీ రిజర్వేషన్ లను 52 శాతానికి పెంచడమా అనే విషయాన్ని వెంటనే తెలంగాణ ప్రభుత్వం తెల్చుకోవాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి కన్వీనర్ దాసు సురేష్ డిమాండ్ చేసారు. బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల అత్యవసర సమావేశంలో పేర్కొన్నారు.. 26 కులాలను బీసీలలో కలపడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణపై బీసీ ముఖ్య నాయకులు దీర్ఘంగా చర్చించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ముసుగులో ఆడుతున్న రాజకీయ ఆటకు బలహీన వర్గాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . సామాజిక వెనుకబాటు తనాన్ని అనుసరించి కొన్ని వర్గాలను బీసీలలో చేర్చవచ్చనే 127 వ రాజ్యాంగ సవరణను తమ రాజకీయ అవసరాలకోసం వినియోగించుకుంటూ ప్రభుత్వంలో కొనసాగుతున్న పార్టీలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని పేర్కొన్నారు.త్వరలో జరగనున్న ఉద్యోగ నియామకాల్లో బిసి రిజర్వేషన్ శాతాన్ని పెంచకుండా 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తూ, తెలంగాణలో 26 కులాలను బీసీల్లో చేర్చాలన్న ప్రభుత్వ ఆలోచనతో ఇక్కడి నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు . ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా గుడ్డిగా ,మొండిగా వ్యవహరిస్తే బీసీ విద్యార్థులు ,నిరుద్యోగుల నిరసనలతో రాష్ట్రంలో అగ్గి రాజుకుంటుందని హెచ్చరించారు..మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అవుతుందనే విషయం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు.. బీసీల రిజర్వేషన్ లను పక్క రాష్ట్రాలైన తమిళ నాడు (69 శాతం) ఛత్తీస్ ఘడ్ (74 శాతం) ఝార్ఖండ్ (64 శాతం) మాదిరిగా తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్లో సహితం బీసీ రిజర్వేషన్ లను 50 శాతానికి పెంచిన తరువాతే కొత్త కులాలను బీసీ లలో కలిపే ఆలోచనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాల న్నారు..ఆలా కాకుండా తెలంగాణ లోని అగ్రవర్ణాల ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు ఆంధ్రప్రాంతపు 26 కులాలు అడ్డు రావద్దు అనే ఆలోచనతో , తెలంగాణలోని అగ్రవర్ణాలు ప్రభుత్వంపై తీసుకువస్తున్న ఒత్తిడికి గురై ఆ భారాన్ని అమాయకులైన బీసీ ల పై మోపడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు ..26 కులాలను 2017 లో ఇదే టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల జాబితా నుండి తొలగించి తాము నిజమైన తెలంగాణ వాదులుగా చిత్రీకరించుకోవడానికి ప్రయత్నించి 2018 ఎన్నికలలో గెలిచిందన్నారు. ప్రస్తుతం బీ ఆర్ ఎస్ గా అవతరించే క్రమంలో ఆంధ్ర ప్రాంతపు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి తొలగించిన ఆయా కులాలనే మరలా బీసీ జాబితాలో చేర్చడానికి కుత్సిత ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.స్థానిక స్థితిగతులను, సామాజిక వెనుకబాటుతనాన్ని అనుసరించి రాష్ట్రాలు కొన్ని వర్గాలను బీసీలలో కలిపే అవకాశాన్ని కల్పించిన 127 వ రాజ్యాంగ సవరణను తెలంగాణ ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం, వచ్చే ఎన్నికలలో తమ అవకాశాలను వెరుగు పర్చుకునేందుకై వాడుకుంటూ బీసీ ల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుందని దాసు సురేశ్ ఆరోపించారు.తెలంగాణ ప్రభుత్వం తమిళనాడులో మాదిరిగా బీసీల రిజర్వేషన్ 50 శాతానికి పెంచే ప్రయత్నాలు చేయకుండా బీసీ ఉద్యోగుల మెడపై కత్తిలా వేలాడుతున్న క్రిమిలేయర్ ను తొలగించకుండాచోద్యం చూస్తున్నదని ఎద్దేవా చేశారు.., బీసీ ఉద్యోగుల 8 లక్షల రూపాయల క్రీమీలేయర్ పరిమితిని పెంచడానికి కావలసిన కాల పరిమితి 2019 లోనే ముగిసినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా ఎటువంటి ఉద్యమాలు లేకున్నా రాత్రికి రాత్రే ప్రజలపై ఆపాదించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను ఇప్పటికే వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లో అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడటం విడ్డూరంగా ఉందన్నారు..2020 లో సైతం 17 కులాలను తెలంగాణ ప్రభుత్వం బీసీలలో కలిపిందని ఈ తదంగం లో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్టు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు.. కొంతమంది బీసీ ప్రముఖులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బీసీల అవకాశాలను పణంగా పెడుతున్నారని ఆరోపించారు ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ స్థాయిలో ఉన్న ప్రజలకు తెలియజేయడానికి, బీసీ ఓట్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యతను ఏర్పాటు చేయడానికి కరపత్రాలు జెండా ఎజెండాతో తాము సిద్ధంగా ఉన్నామని త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీసీ ప్రాతినిధ్యం బలంగా ఉన్న స్థానాలను రాజకీయంగా చైతన్యవంతం చేయడానికి తాము ప్రజా క్షేత్రం లోకి అడుగు పెట్టనున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కోర్ కమిటీ సభ్యులు దొంత ఆనందం, చాపర్తి కుమార్ గాడ్గే, బోనం ఊర్మిళ, ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, జన వికాస్ హరిత్ రుడా,తలకొక్కుల శ్రీశైలం, మంద మురళి, యూర రాకేష్, తదితరులు పాల్గొన్నారు

'కాశీ తమిళ సంగమం' కార్యక్రమానికి హాజరైన తమిళ ప్రతినిధుల 8వ బృందం హనుమాన్ ఘాట్లో పవిత్ర స్నానం చేసింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 9నెల రోజుల పాటు జరిగే "కాశీ తమిళ సంగమం"లో భాగంగా వారణాసి చేరుకున్న 8వ తమిళ ప్రతినిధి బృంద సభ్యులు, గంగా తీరంలోని "హనుమాన్ ఘాట్" వద్ద పవిత్ర స్నానం చేశారు. గతంలో దీనిని 'రామేశ్వరం ఘాట్' అని పిలిచేవారు.

వారణాసిలో ఎక్కువ మంది సందర్శించే ఘాట్లలో 'హనుమాన్ ఘాట్' ఒకటి. ఈ ఘాట్ పరిసర ప్రాంతాల్లో కేరళ మఠం, కంచి శంకర మఠం, శృంగేరి మఠం మొదలైన దక్షిణ భారత మఠాలు ఎక్కువగా ఉన్నాయి.

ప్రతినిధి బృందం సభ్యులు 'హనుమాన్ ఘాట్' వద్ద ఉన్న పురాతన ఆలయంలో పూజలు చేశారు.

'హనుమాన్ ఘాట్' సమీపంలోనే ఉన్న సుబ్రహ్మణ్య భారతియార్ నివాసాన్ని కూడా సందర్శించారు.

"కాశీ తమిళ సంగమం"లో భాగంగా జరిగే హాకీ, ఫుట్బాల్ క్రీడల్లో పోటీ పడేందుకు తమిళనాడు క్రీడాకారుల మొదటి బృందం ఈ ఉదయం వారణాసికి చేరుకుంది. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్యూ) ప్రాంగణంలో 2022 డిసెంబర్ 8 నుంచి 15 వరకు, 8 రోజుల పాటు "క్రీడా పోటీలను" భారత క్రీడా ప్రాధికార సంస్థ (శాయ్) నిర్వహిస్తోంది.

బీఆర్ఎస్గా.. టీఆర్ఎస్... ఈసీ ఆమోదం...!

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ.. భారత రాష్ట్ర సమితిగా మారింది. తెలంగాణ పరిధి నుంచి జాతీయ స్థాయి పార్టీగా రూపాంతరం చెందింది. ఉద్యమ పార్టీ నుంచి ప్రాంతీయ పార్టీ అధినేతగా మొదలైన కేసీఆర్ (ఐఅఖీ) ప్రస్థానం జాతీయ పార్టీ అధ్యక్షుడి స్థాయికి చేరారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్?గా మారింది. ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించింది. టీఆర్ఎస్?(ఖీ)ను బీఆర్ఎస్?గా మారుస్తూ ఈసీ ఆమోదం తెలిసింది. టీఆర్ఎస్ను బీఆర్ఎస్ (ఃఖీ)గా మార్చుతూ అధ్యక్షుడు కేసీఆర్?కు సీఈసీ సమాచారం ఇచ్చింది. సీఈసీ నుంచి కేసీఆర్?కు అధికారికంగా లేఖ వచ్చింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 9న (శుక్రవారం) మధ్యాహ్నం 1: 20 నిమిషాలకు "

అథ్లెటిక్స్ ప్రతిభ కనబరిచిన వాణి విద్యాలయం విద్యార్థులు....

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం విద్యార్థులు హైదరాబాదులో జరిగిన అథ్లెటిక్స్ జూనియర్స్ విభాగంలో ప్రతిభను కనబరిచారు. శుక్రవారం వాని విద్యాలయ కరస్పాండెంట్లు అనంతరెడ్డి పిల్లి మహేష్ ప్రిన్సిపల్ రంగు శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులను ప్రశంసించారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్12,14 బాలికల విభాగంలో వాణి విద్యాలయం హై స్కూల్ విద్యార్థినిలు ఆరవ తరగతి చదువుతున్న ఎం వర్షిత ,9వ తరగతి చదువుతున్న వి మహేశ్వరి జిల్లా స్థాయిలో ఎంపికై ఈనెల 6వ తేదీన హైదరాబాదులోని గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర స్థాయిలో పాల్గొని విశేషమైన ప్రతిభను కనబరిచి, పలువురు చేత ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి, మహేషులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉత్తేజం ,క్రమశిక్షణ అబ్బుతాయని అన్నారు. క్రీడలలో ప్రతిభా ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థిని ,విద్యార్థులు చదువులో క్రీడల్లో రాణించడానికి ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు అనంతరం క్రీడలో రాణించిన విద్యార్థినిలను కరస్పాండెంట్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9గుర్తించిన ఒక్కసారి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ వస్తువులపై 12 ఆగస్టు 2021న నిషేధం విధించగా, అది 1 జులై 2022న అమలులోకి వస్తుంది. నిషేధిత ఒక్కసారి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థలకు ప్రత్యామ్నాయాలకు మారేందుకు సమయాన్ని ఇవ్వడం జరిగింది. ఎంఎస్ ఎంఇ యూనిట్లకు మద్దతునిచ్చేందుకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల మంత్రిత్వ శాఖ పథకాలను అమలు చేస్తుంది. ఇంతకు ముందు, నిషేధిత ఒక్కసారి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ వస్తువులను ఉత్పత్తి చేసిన సంస్థలు ప్రత్యామ్నాయాలు / ఇతర వస్తువుల ఉత్పత్తిలోకి మళ్ళేందుకు మద్దతును అందించడం కూడా ఇందులో భాగమే. ఈ పథకాల మార్గదర్శనాల ప్రకారం సాంకేతికతను ఆధునికీరించడం, తాజా పరచడం, అవగాహనను సృష్టించడం, మార్కెటింగ్ మద్దతు, మౌలిక సదుపాయాల మద్దతును అందిస్తాయి. ప్రత్యామ్నాయ ఉత్పత్తి కొత్త ఉపాధి అవకాశాలను, వాణిజ్య సమూనాలను సృష్టిస్తాయి. ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయాలను అనుసరించడాన్ని పెంచేందుకు జిఎస్‌టి రేట్లను సవరించవలసిందిగా జిఎస్‌టి కౌన్సిల్ సెక్రటేరియేట్‌కు సూచించడం జరిగింది.

ఈ సమాచారాన్ని పర్యావరణ, అటవీ ఉ పర్యావరణ మార్పు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే రాజ్యసభకు గురువారం ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు.

భౌగోళిక సమాచార వ్యవస్థలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9పరివేష్, ఈ-గ్రీన్ వాచ్, వన్ అగ్ని జియో పోర్టల్ వంటి వెబ్ ఆధారిత భౌగోళిక సమాచార వ్యవస్థలను (జిఐఎస్) మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసింది. పరివేష్ పోర్టల్ అంటే పర్యావరణం, అటవీ, వన్యప్రాణులు, తీర నియంత్రణ ప్రాంతాలకు సంబంధించిన అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడానికి, వాటిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన ఏక గవాక్ష సమీకృత పర్యావరణ నిర్వహణ వ్యవస్థ. నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా సంబంధిత వర్గాలకు సమాచారం అందించే జిఐఎస్ ఆధారిత వ్యవస్థ, విశ్లేషణల వేదిక ఇది.

మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ-గ్రీన్ వాచ్ పోర్టల్ అంటే, కాంపా నిధి కింద చేపట్టిన మొక్కలు నాటడం, ఇతర అటవీ పనులకు సంబంధించిన పనుల స్వయంచాలనం, క్రమబద్ధీకరణ, సమర్థవంతమైన నిర్వహణను సులభతరం చేయడానికి రూపొందించిన అధునాతన సాంకేతికత ఆధారిత వేదిక.

మొక్కలు నాటి ప్రదేశం, ప్రాంతం, సంవత్సరానికి సంబంధించిన ఖచ్చితత్వం కోసం ఈ-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో రాష్ట్ర అటవీ శాఖలు అప్‌లోడ్ చేసిన వివిధ అటవీ ప్రాంతాల సమాచారాన్ని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ) విశ్లేషిస్తుంది.

అటవీ ప్రాంతాల్లో కార్చిచ్చుల సంబంధిత సమాచారాన్ని వినియోగదారు స్నేహపూర్వక అనుసంధానం ద్వారా అందించడానికి వన్ అగ్ని జియో పోర్టల్‌ను ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసింది. సమీప ప్రాంతాల్లో ఏర్పడే కార్చిచ్చులను వాస్తవ సమయంలో నిరంతరం పర్యవేక్షించడానికి ఈ పోర్టల్‌ను తీసుకొచ్చింది. భారతదేశంలో అటవీ కార్చిచ్చులకు సంబంధించిన సమాచారాన్ని అందించే ఒకే ఒక్క మూలంగా వన్ అగ్ని జియో పోర్టల్ పనిచేస్తుంది.

పర్యావరణం, అటవీ ఉ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే, లిఖితపూర్వక సమాధానంగా ఈ సమాచారాన్ని ఇవాళ రాజ్యసభకు అందించారు.

పర్యావరణ పరిశీలన, పరీక్షకు విశ్వాసనీయ వ్యవస్థ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 కింద ప్రభుత్వం 14.09.2006వ తేదీన ఎస్.ఒ. 1533 (ఇ) పర్యావరణ ప్రభావ అంచనా (ఇఐఎ) నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇఐఎ నోటిఫికేషన్,2006 లో గల అంశాల ప్రకారం , ముందస్తు పర్యావరణ అనుమతులు పొందవలసినవి - 1) కొత్త ప్రాజెక్టులు లేదా ఈ నోటిఫికేషన్ షెడ్యూల్‌లో పొందుపరిచిన కార్యకలాపాలు 2) ఉనికిలో ఉన్న ప్రాజెక్టులకు షెడ్యూల్‌లో పేర్కొన్న సంబంధిత రంగానికి నిర్దేశించిన పరిమితులకు మించి సామర్థ్యపు జోడింపుతో ఈ నోటిఫికేషన్ షెడ్యూల్‌లో పేర్కొన్న కార్యకలాపాలు -విస్తరణ లేదా ఆధునీకరణ తర్వాత షెడ్యూల్‌లో నిర్దేశించిన ప్రభావసీమ పరిమితులు దాటిన ప్రాజెక్టులు లేదా కార్యకలాపాలు; 3) నిర్దేశిత పరిధిని దాటి షెడ్యూల్‌లో జోడించిన ఉనికిలో ఉన్న ఉత్పత్తి యూనిట్లలో ఉత్పత్తి మిశ్రమంలో ఏదైనా మార్పు. ప్రాజెక్టుల కోసం ఇసి ప్రక్రియలో పరీక్షించడం, ఆస్కారం (స్కోపింగ్), ప్రజలతో సంప్రదింపు, మదింపుచేయడం అనే నాలుగు దశలను కలిగి ఉంటుంది. మంత్రిత్వ శాఖ సుస్థిరమైన అభివృద్ధిపై దృష్టితో ఇసి పొందేందుకు బలమైన, పారదర్శక ప్రక్రియను రూపొందించే లక్ష్యంతో పలు కార్యక్రమాలను చొరవలను చేపట్టి, విధానాలు, నిబంధనలు, నోటిఫికేషన్లలో అవసరమైన మార్పులను చేపట్టింది. ముఖ్యమైన చొరవలు పరివేష్ (పిఎఆర్ఐవిఇఎస్ హెచ్ - ప్రోయాక్టివ్ అండ్ రెస్పాన్సివ్ ఫెసిలిటేషన్ బై ఇంటరాక్టివ్, వర్చువస్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సింగిల్ - విండో హబ్) ద్వారా ఆన్‌లైన్‌లో ప్రతిపాదనల సమర్పణ, అనుమతి తప్పనిసరి. దరఖాస్తుల సమర్పణ, అజెండా తయారీ, మినిట్స్ తయారీతో పాటుగా అనుమతులను మంజూరు చేసే మొత్తం ప్రక్రియను పరివేష్ ఆటోమేట్ (యాంత్రికం) చేస్తుంది.

అన్ని రకాల అనుమతులకు (పర్యావరణ, అటవీ, వన్యప్రాణి, తీర ప్రాంత వ్యవస్థీకృత జోన్ (సిఆర్‌జెడ్) ఒకటే రిజిస్ట్రేషన్.

ఇఐఎ నోటిఫికేషన్, 2006ను సవరించడమే కాక,పర్యావరణ పటిష్టత, భద్రతల విషయంలో ఎటువంటి రాజీ లేకుండా ఇసి ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు ఎప్పటికప్పుడు వివిధ కార్యాలయ మెమొరాండాలు జారీ అయ్యాయి. ఈ సమాచారాన్ని పర్యావరణం, అడవులు ఉ పర్యావరణ మార్పు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే గురువారం రాజ్యసభకు సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు.

దేశంలో కాంగ్రెస్‌కు నూకలున్నాయ్..అశల్లేని చోట అధికారం

సిమ్లా డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏడాదికో రాష్ట్రం చేజారుతోంది. దేశవ్యాప్తంగానూ పట్టు జారుతోంది. పార్టీలో గ్రూపులు పెరుగుతున్నాయి.. ప్రజల్లో పరపతి తగ్గుతోంది.. ఇదీ కాంగ్రెస్ పరిస్థితి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా పరాభవం ఎదురైంది. కానీ ఆ పార్టీకి దేశంలో ఇంకా పట్టుంది. జనంలో ఆ పార్టీ పట్ల సానుకూలత ఉంది. దానిని అందిపుచ్చుకుంటే మళ్లీ వైభవం ఖాయం. ఎందుకీ మాటంటే హిమాచల్ ప్రదేశ్ లో అధికారం దక్కనుండడమే. గుజరాత్ వంటి పెద్ద రాష్ట్రంలో సాధ్యం కాని అధికారాన్ని హిమాచల్ లో సాధించింది. చిన్న రాష్ట్రమే అయినా ఈ ఫలితాన్ని కాదనలేం. ఇంతకూ గుజరాత్ లో ఎందుకు పోటీ ఇవ్వలేకపోయింది..? హిమాచల్ లో ఎలా సాధించింది..? అనేది చూస్తేదిశ లేదు దశ లేదు గుజరాత్ కాంగ్రెస్ హిమాచల్ కాంగ్రెస్ రెండూ ఒకటేనా? అంటే ఒకటే అనేంతగా ఆశ్చర్యంగా ఉన్నాయి ఫలితాలు. గుజరాత్ లో దశ దిశ లేని వైఖరితో ఆ పార్టీ దారుణ పరాజయాన్ని మూటగట్టుకుంది. ప్రచారానికి ఎవరు వెళ్తున్నారో..? అసలు ప్రచారం చేస్తున్నారో లేదో తెలియని పరిస్థితి. అదే సమయంలో స్ఫూర్తిదాయక ఫోకస్స్ ప్రచారంతో హిమాచల్ ను వశం చేసుకుంది. గుజరాత్ లో ఎవరూ బాధ్యత తీసుకోలేదు. కానీ హిమాచల్ లో దీనికి పూర్తి భిన్నంగా సాగింది.ఆప్ ఉన్నా ఫలితం సాధించింది..ఈ ఎన్నికల్లో గుజరాత్ లో కాంగ్రెస్ ఓట్లు 25 శాతంలోపునకు పడిపోయాయి. వాస్తవానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాకతోనే గుజరాత్ లో కాంగ్రెస్ కు గడ్డు కాలం మొదలైందని భావించారు. అది నిజమైంది. కానీ గుర్తుపెట్టుకోవాల్సింది ఏమంటే హిమాచల్ లోనూ ఆప్ పోటీచేసింది. కానీ అక్కడ కాంగ్రెస్ గెలవబోతోంది. అంటే దీనర్థం కాంగ్రెస్ నాయకులు చొరవ చూపిన చోట పార్టీ బలంగా నిలిచింది.

చేతులెత్తేసిన చోట కునారిల్లిపోయింది. చిత్రమేమంటే గుజరాత్ లో కాంగ్రెస్ ను చావుదెబ్బ కొట్టిన ఆప్.. ఢిల్లీకి దగ్గరగా ఉండే హిమాచల్ లో మాత్రం బోణీ కూడా కొట్టలేకపోయింది.ఐదేళ్ల కిందట ఊపు నేడేది? 2017 ఎన్నికల్లో గుజరాత్ లో కాంగ్రెస్ ప్రచారాన్ని హోరెత్తించింది. అగ్ర నేత సోనియా గాంధీ నాటి పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆ ఎన్నికలను ప్రధాని మోదీతో వ్యక్తిగత పోటీ అన్నంత స్థాయిలో తీసుకున్నారు. నాడు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా గుజరాత్ ఇన్ చార్జిగా ఉన్న అశోక్ గెహ్లోత్ కాంగ్రెస్ కు మెదడు లాంటి అహ్మద్ పటేల్ ఆయనకు అండగా నిలిచారు. దీంతోనే గెలవగలం అనే ఆత్మవిశ్వాసంతో పోరాడింది. చివరకు 77 సీట్లను సాధించింది. బీజేపీని 99 సీట్లకు పరిమితం చేసింది. కానీ ఇప్పుడు అహ్మద్ పటేల్ భౌతికంగా లేరు. గెహ్లోత్ రాజస్థాన్ సీఎంగా అక్కడి అసమ్మతితోనే సతమతం అవుతున్నారు. వీటికితోడు కాంగ్రెస్ కు సహజమైన వర్గ విభేదాలు సరేసరి. దీంతో చిత్తశుద్ధి లోపించింది. ఎన్నికల ప్రారంభ దశలోనే "కాంగ్రెస్ బీజేపీని ఢీకొట్టలేదు" అనే ఫీలర్ గుజరాత్ ప్రజలకు వెళ్లింది. గుజరాత్ ఎన్నికల ప్రధాన పరిశీలకుడిగా ఈసారీ గెహ్లోత్ ను నమ్ముకున్నా.. ఆయన రాజస్థాన్ వ్యవహారాలతో పెద్దగా ప్రయత్నం చేయలేకపోయారు. జీపీసీసీ అధ్యక్షుడు నామమాత్రం గుజరాత్ కు అసలు పీసీసీ అధ్యక్షుడు ఉన్నారా.? అంటే ఉన్నారంటే ఉన్నారు. కానీ పోరాట పటిమ లేదు.. స్ఫూర్తిదాయక నాయకత్వం కరువు.. జగ్దీష్ ఠాకూర్ జీపీపీసీ చీఫ్. వెటరన్ అయిన ఈయన ఇంకా భరత్ సింగ్ సోలంకీ ఛాయ నుంచి బయటపడలేదు. ఇక సీనియర్లు అర్జున్ మోద్వాఢియా శక్తిసింగ్ గోహిల్ సిద్ధార్థ్ పటేల్ తమ క్తిమేర పోరాడినా వారిమధ్య సమన్వయం కరువైంది. ఈసారీ గెహ్లోత్ కు తోడు రాజస్థాన్ మాజీ మంత్రి రఘుశర్మను ఇన్ చార్జిగా నియమించారు. వీరిద్దరూ సన్నిహితులు. కానీ వారి మధ్యనే విభేదాలు వచ్చాయి. ఓ దశలో రఘు శర్మ నిధుల కోసం ఏఐసీసీని వేడుకోవాల్సి వచ్చింది. చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో కారణాలు.హిమాచల్ నాడిని పసిగట్టిన ప్రియాంక హిమాచల్ ప్రదేశ్ లో పార్టీకి అవకాశాలు ఉన్నాయని అగ్ర నేత ప్రియాంక గాంధీ ముందే పసిగట్టారు. పోరాడితే ఫలితం సాధించవచ్చని భావించారు. ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ భగేల్ తో కలిసి పనిచేసి ఫలితం సాధించారు. యూపీ ఎన్నికల్లో ఈ ద్వయమే బాధ్యతలు తీసుకున్నా ఓటమి ఎదుర్కొంది. ఆ పరాభవాన్ని దిగమింగుతూ హిమాచల్ లో విజయ ఢంకా మోగించారు.అంశాలను గుర్తించి..హిమాచల్ లో ఏ అంశాలను లేవనెత్తితే బీజేపీని ఇబ్బంది పెట్టవచ్చో ముందే గుర్తించారు. అలాంటివే.. పాత పింఛను పునరుద్ధరణ నిరుద్యోగం అగ్నివీర్ కింద సైన్యంలో నియామకాలు ధరల పెరుగుదల. ఇక ప్రియాంక చాలా ర్యాలీల్లో పాల్గొన్నారు. భఘేల్ క్యాంప్ ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. టిక్కెట్ల పంపిణీలో ఎదురైన అడ్డంకులను సమర్థంగా అధిగమించారు. ఇదే సమయంలో ప్రజలను ఆకర్షించేలా లక్ష ఉద్యోగాలు మహిళలకు రూ.లక్షన్నర ఆర్థిక లబ్ధి పాత పింఛను పునరుద్ధరణ గురించి ప్రధానంగా ప్రస్తావిస్తూ ప్రజల్లోకి వెళ్లారు.విభేదాలున్నా ప్రభావం పడనీయకుండా హిమాచల్ కాంగ్రెస్ లోనూ విభేదాలున్నాయి. అక్కడి పీసీపీ చీఫ్ ప్రతిభా సింగ్ ఆమె కుమారుడు విక్రమాదిత్య పీసీసీ మాజీ చీఫ్ సుఖ్వీందర్ సింగ్ సుఖును కానీ ప్రతిపక్ష నేత ముఖేష్ అగ్నిహోత్రిని కానీ ఎన్నడూ ముఖతా చూడనే లేదు. వీరంతా సీఎం అభ్యర్థులే. కానీ వీరి మధ్య విభేదాల ప్రభావాన్ని కాంగ్రెస్ ఎన్నికలపై పడనీయలేదు. అందుకే అధికారం దక్కనుంది.

యూఎన్ఎఫ్‌సీసీసీ కాప్ 27, కర్బన రహితంగా మారడానికి భారతదేశం చేసిన వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి విధాన నిర్ణయ ఒప్పందానికి (యూఎఎన్ఎఫ్‌సీసీసీ) సంబంధించిన అన్ని దేశాల సమావేశానికి (కాప్) సంబంధించి, విస్తృత చర్చల తర్వాత, అన్ని దేశాల ఏకాభిప్రాయంతో తీసుకున్న వివిధ నిర్ణయాల రూపంలో తుది ఫలితాలు ఉంటాయి. పూర్తి స్వచ్ఛందంగా లేదా తప్పనిసరిగా పరిగణలోకి తీసుకునేలా వివిధ స్థాయిల నిబద్ధతలు, బాధ్యతలతో ఆ నిర్ణయాలు ఉంటాయి. పారిస్ ఒడంబడిక ప్రాథమిక నిబంధనల ప్రకారం, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు వర్తించేలా, ఆయా దేశాల్లోని పరిస్థితుల ఆధారంగా ఉమ్మడిగా ఉండని, విభిన్నమైన బాధ్యతలు ఉ సామర్థ్యాల ఆధారంగా మినహాయింపులు కూడా ఉంటాయి. ఈ నిర్ణయాలకు సంబంధించిన ఖచ్చితమైన ప్రాథమిక నిబంధనల ఆధారంగా, తన బాధ్యతల నెరవేర్చడంలో భారతదేశం తగిన చర్యలు తీసుకుంటుంది.

పారిస్ ఒడంబడిక నిబంధనల ప్రకారం, జాతీయ స్థాయిలో నిర్ణయించిన సహకారాలు (ఎన్‌డీసీలు), దీర్ఘకాలంలో తక్కువ ఉద్గారాల అభివృద్ధి వ్యూహాన్ని (ఎల్‌టీ-ఎల్‌ఈడీఎస్) దేశాలు స్వయంగా నిర్ణయించుకుంటాయి, వాటిని యూఎన్ఎఫ్‌సీసీసీకి తెలియజేస్తాయి. దీనికి అనుగుణంగా, భారతదేశం తన నవీకరించిన ఎన్‌డీసీలను 26 ఆగస్టు 2022న సమర్పించింది. దీర్ఘకాలిక తక్కువ కర్బన అభివృద్ధి వ్యూహాన్ని నవంబర్ 14, 2022న సమర్పించింది. 2070 నాటికి సున్న కర్బన స్థాయికి చేరుకునే దిశగా భారతదేశ దృక్పథాన్ని, విధానాన్ని ఈ పత్రాలు తెలియజేస్తాయి. వీటిలో కాలక్రమేణా అవసరమైన మార్పులు ఉంటాయని భావిస్తున్నాం.

ఎల్‌టీ-ఎల్‌ఈడీఎస్ ప్రకారం, పేదరిక నిర్మూలన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, ఆర్థిక వృద్ధి సహా దేశాభివృద్ధి అవసరాలకు కోసం శక్తి అవసరాలను కూడగట్టుకునే అవసరాన్ని బట్టి తక్కువ కర్బన్ అభివృద్ధి మీద భారతదేశ దృష్టి ఉంది. విద్యుత్ ఉత్పత్తి కోసం శిలాజయేతర ఇంధన వనరుల విస్తరణ, శిలాజ ఇంధన వనరుల హేతుబద్ధ వినియోగం, ఇలా రెండింటిపై దేశ ఇంధన భద్రతకు సంబంధించిన ప్రణాళిక ఆధారపడి ఉండటం అవసరం. పునరుత్పాదకాలను పెంచడం, గ్రిడ్‌ను బలోపేతం చేయడం, డిమాండ్ నిర్వహణ మీద దృష్టి పెట్టడం వంటివి అటువంటి వినియోగానికి సంబంధించిన నిర్దిష్ట దశలు.

పర్యావరణం, అటవీ ఉ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే, లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని ఈరోజు రాజ్యసభకు అందించారు.

దేశ సమైక్యతకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో కృషి చేస్తోంది - దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్, డిసెంబర్ 9ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి గమ్యాన్ని ముద్దాడి, నేడు సమాఖ్య స్ఫూర్తితో దేశ సమైక్యతకు భారత్ రాష్ట్ర సమితిగా అధినేత కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ముందుకు వెళుంది చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దేశ ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బీజేపీ దుందుడుకు విధానాలపై పలు కార్యక్రమాల ద్వారా దేశ వ్యాప్తంగా వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. పేద ప్రజలపై మోతల వాతలు పెడుతూ కార్పొరేట్ శక్తులకు 14 లక్షల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర బీజేపీది అన్నారు. కర్షక,కార్మిక లోకం ఉసురు పోసుకుంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు ఇంటికి పంపుతారన్నారు. తెలంగాణలో బిజెపి వదిలిన బాణాలు గురితప్పి తిరుగుతున్నాయని, ఆంధ్రా యాత్రి కులు తెలంగాణలో విషయాత్రలు చేస్తే సరిహద్దు వరకు తరిమి తన్నడం ఖాయం అన్నారు. రాష్ట్రంపై అర్ధ రహిత, ఉచిత సలహాలు అందిస్తున్న ఆంధ్రా వైసీపీ నాయకుల వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదం అన్నారు. దీక్షా ? దివస్ ఉత్సవాలలో భాగంగా ముగింపు కార్యక్రమం "విజయ్ దివస్" సభను తాత్కాలికంగా వాయిదా వేయడం జరుగుతుందన్నారు. తేదీని మరల ప్రకటించడం జరుగుతుందని చీఫ్ విప్ హనుమకొండ అశోక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర రైతు ఋణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, నయిముద్దీన్,కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది

-మీడియా ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

నిజాంబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ విశ్వవిద్యాలయంలో టీఎస్ లా న్యూస్ తెలుగు న్యూస్ ఛానల్ మూడవ వార్షికోత్సవదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మీడియా ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అన్నారు

.ఈ యొక్క వ్యవస్థలో రాజ్యాంగానుసారం కొనసాగుతున్న మూడు స్తంభాలైన శాసనశాఖ, కార్యనిర్వాహణ శాఖ, న్యాయశాఖల, విధి విధానాల పనితీరును ప్రజలకు తెలియజేస్తూ తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ సమ సమాజ పునర్ నిర్మాణానికి తోడ్పడుతూ ముందుకు కొనసాగుతున్నటువంటి శాఖ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా శాఖ అని పేర్కొన్నారు. టీఎస్ లా న్యూస్ తెలుగు న్యూస్ ఛానల్ వారు ఏర్పాటు చేసినటువంటి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం అభినందించదగ్గ విషయమని తెలియజేశారు. అందుకు తన వంతు బాధ్యతగా సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి టీఎస్ లా న్యూస్ తెలుగు న్యూస్ ఛానల్ వారికి మీడియా ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ గా తన వంతు సేవలను అందించడానికి ఎప్పుడు ముందుంటానని ప్రభంజన్ యాదవ్ తెలిపారు. తదనంతరం టీఎస్ లా న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి దేశ అభివృద్ధికి వెనుకడుగు వేయకుండా దేశ స్వాతంత్రం కోసం పోరాడినటువంటి మహానుభావుల ఆకాంక్షను నెరవేర్చడం కోసం , న్యాయాన్ని కాపాడడం కోసం తన వంతు బాధ్యతను సర్వశక్తుల నెరవేరుస్తానని తెలియజేశారు. ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ శాలువాతో టీఎస్ లా న్యూస్ తెలుగు న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమానికి న్యాయవాది ఎర్ర భగవంతురావు, న్యాయవ్యవస్థ విద్యార్థులు, అడ్వకేట్లు, ప్రొఫెసర్లు మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఒడిశాలోని ఓ గ్రామంలో బుల్లెట్లు వర్షం: గాయాలపాలవుతున్న గ్రామస్థులు

ఒడిశా డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ()మనలో అందరికీ సాధారణ నీటి వర్షం గురించి తెలుసు. సీజనల్ వారీగా వర్షాలు కురుస్తూనే ఉంటాయి .ఇవి లేకపోతే.. మనకు పంటలు లేవు ఆహారం అంతకన్నా లేదు. సరే.. దీనికి మించి అంటే..చేపల వర్షం. ఆకాశం నుంచి చేపలు కురవడం. ఇది కూడా మనదేశంలోని మధ్యప్రదేశ్ రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్క సీజన్లో కనిపిస్తుంది. ఆకాశం నుంచి చేపలుపడుతుంటాయి.ఇక కప్పల వర్షం. మనదగ్గర ఒకే ఒక్కసారి పశ్చిమ బెంగాల్లో కురిసింది. ఇక్కడకూడా కప్పలు జోరుగా ఆకాశం నుంచి రాలి పడుతున్నాయా? అన్నట్టుగా వర్షం కురిసింది. ఇది విదేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. సరే..ఈ రెండింటి గురించి కనీసం చెప్పుకొనైనా ఉన్నాం.

కానీ చిత్రంగా.. ఒడిశాలోని ఓ గ్రామంలో బుల్లెట్ల వర్షం కురుస్తుండడం ఆశ్చర్యంగాను అనుమానంగాను ఉంది.ఒడిశాలోని ఓ గ్రామంలో బుల్లెట్లు వర్షం రూపంలో ప్రజలపై కి దూసుకొస్తున్నాయి. దీంతో గ్రామస్థులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. గత మూడేళ్లగా ఈ ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఒడిసా లోని కటక్ జిల్లా నువాఘమ్ గ్రామంలో అప్పుడప్పుడు తూటాల వర్షం కురుస్తోందని ప్రజలు చెబుతున్నారు. అయితే పైనుంచి కురుస్తున్న ఈ బుల్లెట్లు ఎప్పుడు ఎక్కడ వర్షిస్తాయో తెలియక పోవడం గమనార్హం.నిజానికి శత్రుదేశాలకు పొరుగున ఉన్న కొన్ని గ్రామాల్లో ఇలా జరుగుతుంది. రాజస్థాన్ లో ఒకప్పుడు ఇలానే జరిగింది. దీని వెనుక పాకిస్థాన్ ముఠా ఉందని అప్పట్లో గుర్తించారు. కానీ ఒడిసా చుట్టుపక్కల ఎక్కడా కూడా శత్రుదేశం లేదు. కానీ ఇలా బుల్లెట్ల వర్షం మాత్రం కురుస్తుండడం గమనార్హం.అయితే ఈ ఘటనలపై తమకు ఎలాంటి సమాచారం లేదని జిల్లా కలెక్టర్ చెప్పడం విశేషం.

రైతుబజార్ల సిబ్బంది వేతనాల పెంపు.. 23 శాతం పెంచిన ప్రభుత్వం

అమరావతి: డిసెంబర్ 9రైతుబజార్ల సిబ్బంది వేతనాలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇస్తున్న జీతాలను 23 శాతం పెంచింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి ఆదేశాలు జారీచేశారు. రైతుబజార్లలో రైతులు, వినియోగదారుల మధ్య వారధిలా పనిచేస్తున్న సిబ్బంది జీతాలను పెంచాలని ముఖ్యమంత్రి జగన్ ఇటీ-వల నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు జీతభత్యాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు నగరాల్లోని రైతుబజార్ల ఎస్టేట్ ఆఫీసర్లకు రూ.21 వేల నుంచి రూ.26 వేలకు, సూపర్‌వైజర్లకు రూ.15 వేల నుంచి రూ.18,500కు వేతనాలు పెరగనున్నాయి.

మిగిలిన కార్పొరేషన్

చెన్నై ఎయిర్‌పోర్టుకు విమానాల రాకపోకలు నిలిపివేత

చెన్నై, డిసెంబర్ 9 బంగాళాఖాతంలో ఏర్పడిన మండూస్ తుఫాను తీరం వైపు దూసుకొస్తున్నది. దాంతో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. చెన్నై మహా నగరంలో కూడా ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో చెన్నైలోని పార్కులు, ప్లే గ్రౌండ్లను మూసివేయాలని గ్రేటర్ చెన్నై మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు.

అదేవిధంగా డిసెంబర్ 10న చెన్నై మహా నగరంలోని స్కూళ్లు, కాలేజీలను మూసివేయాలని తమిళనాడు ప్రభుత్వం ఆదేశించింది. ప్రతికూల వాతావరణం కారణంగా చెన్నై ఎయిర్‌పోర్టుకు విమానాలు రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారింది. దాంతో అధికారులు ఇవాళ చెన్నై ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించాల్సిన విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ధరణి పోర్టల్‌లో రైతుల ఇబ్బందులు తొలగించాలి... పల్లె కుమార్

-తహశీల్దార్‌కు బిజెపి వినతి పత్రం అందజేత .

మహబూబాబాద్, డిసెంబర్ 9(నేటినిజం ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని,ధరణి పోర్టల్ ను సమీక్షించి రైతుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేసి పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన విధంగా రైతులకు లక్ష రూపాయల వ్యవసాయ రుణ మాఫీని వడ్డీతో సహా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకం రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు అని వెంటనే రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రీమియం చెల్లించి ఫసల్ భీమా పథకం రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి సహకరిస్తున్నా కేసీఆర్ సర్కారు మాత్రం నేటి వరుకూ పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని,హమాలి పైసలు కేంద్రం ఇస్తున్నా రైతుల వద్ద వసూలు చేయడం,తరుగు,తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ మరింత నష్టాల్లోకి నెట్టివేస్తుంది అని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించి రైతుల ఇబ్బందులు, తొలగించాలని డిమాండ్ చేశారు.హమాలి ఛార్జీలను రైతుల వద్ద వసూలు చేయకుండా చూడాలని కోరారు.కేసిఆర్ సర్కారు ఇటీవల తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వలన వేలాది మంది రైతులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుతున్నారు అని, ప్రభుత్వ తప్పిదానికి రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ చెప్పుల అరిగేలా తిరగాల్సి వస్తోంది అని.కొంత మంది రైతులు రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల తమ భూములను కోల్పోయి ప్రాణాలు తీసుకుంటున్నారు అని, ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను సమీక్షించి రైతుల ఇబ్బందులు తొలగించాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని కేసీఆర్ మెడలు వంచి ధరణి పోర్టల్ ను రద్దు చేసే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, ఎస్సీ మోర్చ అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి మూల శేఖర్,ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, నాయకులు సిహేచ్ శ్రీనివాస్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో భారత్ మహాశక్తిగా అవతరించనుంది

-ప్రశంసలు కురిపించిన అమెరికా

న్యూ దిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ పై అమెరికా ప్రశంసలు కురిపించింది. అమెరికా మిత్రదేశంగానే భారత్ ఉండబోదని.. భవిష్యత్తులో మహాశక్తిగా అవతరించనుందని అమెరికా వైట్ హౌస్ సమన్వయకర్త కర్ట్ క్యాంప్ బెల్ సంచలన కామెంట్ చేశారు. గత 20 ఏళ్లలో అమెరికా-భారత్ సంబంధాలు బలపడిన స్థాయిలో మరే దేశంతో ద్వైపాక్షిక బంధం మెరుగుపడలేదని ఆయన అన్నారు. తన దృష్టిలో 21వ శతాబ్దంలో అమెరికాకు అంత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక బంధం భారత్ తోనే ఉందన్నారు.'ఆస్పెన్ సెక్యూరిటీ కౌన్సిల్' మీటింగ్ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా స్పందించారు. 'అమెరికా మరింత దృష్టిపెట్టి ఇరుదేశాల ప్రజల మధ్య బంధాన్ని పెంచేలా టెక్నాలజీ ఇతర అంశాలపై కృషి చేయాలని క్యాంప్ బెల్ పేర్కొన్నారు.

భారత్ లో విభిన్నమైన వ్యూహాత్మక లక్షణం ఉంది.. అది అమెరికా మిత్రదేశంగా ఉండబోదు.. మరో గొప్ప శక్తిగా అవతరిస్తుంది.. ప్రతీ దశలోనూ వివిధ అంశాల్లో ఇరుదేశాల బంధం మరింత బలపడడానికి చాలా కారణాలున్నాయి. కొంత ఆశయంతో పనిచేయాల్సిన బంధమని నేను నమ్ముతున్నాను.ఖగోళ విద్యా పర్యావరణ సాంకేతిక రంగాలేవైనా.. మేము చాలా అంశాలను సమష్టిగా చేయగలిగిన కోణంలోనే చూస్తాం. అదే దిశగానూ పనిచేస్తాం. గత 20 ఏళ్ల బంధంలో చాలా అడ్డంకులను తొలగించుకున్నాం.. ఇందుకోసం ఇరువైపులా లోతుగా కృషి చేశామని వ్యాఖ్యానించారు.భారత్-అమెరికా బంధం చైనాను ఆందోళనకు గురిచేయడానికి ఏర్పడింది కాదని క్యాంప్ బెల్ పేర్కొన్నారు. ఇది సమష్టి కృషి ప్రాముఖ్యాన్ని రెండు దేవాలు లోతుగా అర్థం చేసుకోవడం వల్ల ఏర్పడిందని వెల్లడించారు. క్వాడ్ విషయంలో తాను సానుకూలంగా ఉన్నానని చెప్పారు. అది అనధికారిక వేదికగా మిగిలినా ఆ నాలుగు దేశాల మధ్య బంధం బలపడడానికి చాలా మార్గాలు ఉన్నాయని అన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

మహబూబాబాద్, డిసెంబర్ 9(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిదని మళ్లీ వారి నాయకత్వంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు.ప్రజల అకాంక్షను నెరవేర్చడానికి ఆత్మబలిదానాలను ఆపేందుకు, కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత తల్లి సోనియా అని కొనియాడారు. దేశం కోసం కుటుంబసభ్యుల ప్రాణాలను పణంగా పెట్టిన కుటుంబం గాంధీలదని ఆయన కొనియాడారు. సోనియాగాంధీ వల్లే ఈ రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు నగేష్ , ముత్యాల పూర్ణచందర్, సీతారాం నాయక్ , మన్నూర్ వేణు , ఎరుకలి సమ్మన్న , ముత్తినేని సోమన్న, చెరుకు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం.. 22 వేల చెట్లను నరికేందుకు బాంబే హైకోర్టు అనుమతి

ముంబై, డిసెంబర్ 9 మహారాష్ట్ర లో చేపట్టనున్న బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 22 వేల చెట్లను నరికేందుకు బాంబే హైకోర్టు అనుమతించింది. అయితే షరతులు వర్తిస్తాయని పేర్కొంది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం ముంబైతోపాటు పొరుగున ఉన్న పాల్ఘడ్, థానే జిల్లాల పరిధిలో విస్తరించిన 50,000కు పైగా మద చెట్లను నరికివేయడంపై నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ కోరిన అనుమతిని 2018లో కో-ఆర్డినేట్ బెంబ్ తిరస్కరించింది. ప్రజా ప్రయోజన ప్రాజెక్ట్ అయితే బాంబే హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది.

ఈ నేపథ్యంలో నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. గతంలో పేర్కొన్న 50 వేలకుపైగా చెట్ల నరికివేతను 22 వేలకు తగ్గించినట్లు తెలిపింది. అలాగే నరికిన చెట్లకు బదులుగా ఐదు రెట్ల మేర మొక్కలు నాటుతామని హామీ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి అన్ని అనుమతులు పొందినట్లు కోర్టుకు వివరించింది.

కాగా, బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం భారీ సంఖ్యలో చెట్లను నరకడంపై ముంబై పర్యావరణ పరిరక్షణకు చెందిన ఎన్జీవో సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. చెట్లు నరకడం వల్ల పర్యావరణంపై పడే ప్రభావాన్ని అంచనా వేయలేదని పేర్కొంది. అలాగే ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి పేలుడు కార్యక్రమాలు చేపట్టకుండా చూడాలని కోర్టును కోరింది.

మరోవైపు చీఫ్ జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అభయ్ అహుజాతో కూడిన ధర్మాసనం అన్ని వర్గాల వాదనలు విన్నది. డిసెంబర్ 1న రిజర్వ్ చేసిన తీర్పును శుక్రవారం వెల్లడించింది. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం సుమారు 22,000 మద చెట్ల నరికివేతకు అనుమతించింది. అయితే పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, మహారాష్ట్ర తీర మండల నిర్వహణ అథారిటీ మంజూరు చేసిన అనుమతులలో పేర్కొన్న నిబంధనలు, షరతులకు కట్టుబడాలని నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది.

న్యూఢిల్లీలో ఎఫ్ఏఐ వార్షిక సదస్సును ప్రారంభించిన కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) వార్షిక సదస్సు 2022 (2030 నాటికి ఎరువుల రంగం)ను కేంద్ర రసాయనాలు మరియు ఎరువులు, మరియు ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల శాఖ కార్యదర్శి శ్రీ అరుణ్ సింఘాల్, డీజీ ఎఫ్ఏఐ శ్రీ అరవింద్ చౌదరి, ఎఫ్ఏఐ చైర్మన్ శ్రీ కేఎస్ రాజు, పరిశ్రమల ప్రతినిధులు, మంత్రిత్వ శాఖలోని ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడిన ఆహార భద్రతను అందించడంలో ఎరువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. గత మూడేళ్లుగా ఎరువులు, ముడిసరుకుల ధరలు భారీగా పెరిగాయన్నారు. మంత్రి మాట్లాడుతూ "మా ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేసింది. దేశ రైతులకు సరసమైన ధరలకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూసింది. ఎరువుల సబ్సిడీ మొత్తాన్ని ఎక్కువ ద్వారా సరసమైన ధరలకు ఎరువులు అందుబాటులోకి వచ్చేలా చేశాము. మహమ్మారికి ముందు 2019-20 సంవత్సరానికి సబ్సిడీ 10 బిలియన్ అమెరికా డాలర్ల వరకు ఉండేది. ప్రస్తుత సంవత్సరంలో సబ్సిడీని దాదాపు 27 బిలియన్ అమెరికా డాలర్ల వరకు పెంచడం ద్వారా ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కలిగించింది" అని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు.

"ప్రపంచం నేడు ఎరువుల ధరల పెరుగుదల మరియు లభ్యతలో తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎరువులకు సంబంధించిన అంశాల్లో దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రపంచ దేశాలు సహేతుకమైన మరియు పారదర్శకమైన విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది'' అని డాక్టర్ మాండవీయ అన్నారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం, కోవిడ్-19 అనంతర పరిణామాలు, వాతావరణంలో వస్తున్నా మార్పుల రూపంలో ప్రపంచం మూడు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటున్నదని డాక్టర్ మాండవీయ వ్యాఖ్యానించారు. ఈ మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని దేశ ఎరువుల సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా ఆహార, ఆరోగ్య భద్రత రంగాల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. " దీర్ఘ కాలం అమలులో ఉండే ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు లక్ష్యాన్ని సాధించడానికి ఉపకరిస్తాయి. వీటివల్ల లక్ష్య సాధన దేశంలో వేగంగా అడుగులు పడతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఎరువులు ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమలు, విదేశీ సరఫరాదారుల మధ్య ఒప్పందాలు, అవగాహన కుదిరేలా చూసి ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చూసేందుకు చర్యలు అమలు చేసింది' అని డాక్టర్ మాండవీయ వివరించారు.

'ఉత్పత్తి, కార్మిక రంగం,వ్యవసాయ రంగం, విద్య రంగాల్లో సంస్కరణలు అమలు చేసి సులభతర వాణిజ్యానికి ప్రభుత్వం ప్రోత్సహించింది. ప్రభుత్వం అమలు చేసిన చర్యలు ఆర్థిక రంగం తిరిగి పుంజుకోవడానికి దోహదపడ్డాయి. దీనిలో భాగంగా 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని ఎరువుల రంగంలో అమల్లోకి తెచ్చి మూతబడిన 5 యూరియా ప్లాంట్లను ప్రభుత్వం తిరిగి తెరిచింది. 2225 నాటికి యూరియా రంగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది. ఇటీవల ప్రభుత్వం' ఒక దేశం. ఒక ఎరువు' విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం యూరియా, ఎంఓపి,డీఏపీ, ఎన్ పీ కె లు భారత్ బ్రాండ్ కింద విక్రయించబడతాయి. దీనివల్ల నాణ్యత, బ్రాండ్ విషయంలో దేశం అంతటా ఒకే విధమైన విధానం అమలులో ఉంటుంది.' అని మాండవీయ పేర్కొన్నారు.

దేశంలో పనిచేస్తున్న దాదాపు మూడు లక్షల ఎరువుల విక్రయ కేంద్రాలను "ప్రధాన్ మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు"పేరిట రైతుల కోసం ఏక గవాక్ష సేవా కేంద్రాలుగా మార్చాలని నిర్ణయించామని మంత్రి తెలియజేశారు.

మొత్తం విలువ గొలుసును సానుకూలంగా ప్రభావితం చేసి, స్థిరమైన లక్ష్యాలను సాధించడంలో గణనీయంగా సహాయపడే పోషకాల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపర చడానికి నూతన వ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి పరిశ్రమలు కృషి చేయాలని మంత్రి సూచించారు. పరిశ్రమ తప్పనిసరిగా ప్రత్యామ్నాయ ఎరువులు మరియు కొత్త-యుగం స్మార్ట్ పరిష్కారాల అంశంలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. సమర్థత, ఆర్థిక అభివృద్ధి, జీవావరణ అంశాలలో నానో ఎరువులు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు.

కార్యక్రమంలో మూడు ఎఫ్ఏఐ ప్రచురణలు మరియు ఎఫ్ఏఐ డేటా పోర్టల్‌ను కేంద్ర మంత్రి విడుదల చేశారు. ఈ పోర్టల్ ఏకరీతి డేటా బేస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఎఫ్ఏఐ సమాచారాన్ని భౌతికంగా నమోదు చేసే విధానానికి పోర్టల్ స్వస్తి పలుకుతుంది.

ఈ సంవత్సరం '2030 నాటికి ఎరువుల రంగం' అనే అంశంపై ఎఫ్ఏఐ వార్షిక సదస్సు జరుగుతుంది. ఆకువచ్చ ఎరువుల కోసం సాంకేతికతలు, గ్రీన్ ఫైనాన్సింగ్ మరియు రవాణా ఖర్చు తగ్గించడం,వ్యవసాయ రంగంలో సుస్థిర అభివృద్ధి సాధించడం,వ్యవసాయ రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు వంటి అంశంపై సదస్సులో చర్చలు, ప్రదర్శనలు ఉంటాయి. సదస్సులో నిపుణుల అభిప్రాయాలు, చర్చలు వ్యవసాయ రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విధాన రూపకర్తలకు , వ్యవసాయం మరియు ఎరువుల రంగాలకు సంబంధించిన వారందరికీ ఉపయోగపడే కొన్ని ఉపయోగకరమైన సిఫార్సులకు దారితీస్తాయి.

హిమాచల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ సన్నాహాలు : గవర్నర్‌ను కలిసిన పార్టీ నేతలు

సిమ్లా, డిసెంబర్ 9హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ సన్నాహాలు ముమ్మరం చేసింది. హిమాచల్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను శుక్రవారం కాంగ్రెస్ నేతలు కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. తమ పార్టీ ఎమ్మెల్యేల వివరాలతో కూడిన లేఖను గవర్నర్‌కు అందచేశారు.

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజీవ్ శుక్లా, పార్టీ పరిశీలకులు భూపేష్ భఘేల్, బీఎస్ హుడా రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ సీఎం అభ్యర్థిని ఎంపిక చేయలేదు. సీఎంను ప్రకటించేందుకు పార్టీ పరిశీలకులు ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

సీఎం రేసులో మాజీ సీఎం వీరభద్ర సింగ్ సతీమణి, పార్టీ రాష్ట్ర శాఖ చీఫ్ ప్రతిభా సింగ్, సీఎల్పీ మాజీ నేత ముఖేష్ అగ్నిహోత్రి సహా పలువురు నేతలు పోటీలో నిలిచారు. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలకు కాంగ్రెస్ 40 స్థానాల్లో విజయం సాధించగా బీజేపీ 25 స్థానాలకు పరిమితమైంది. మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.

దేహధారుఢ్య పరీక్షలకు హాజరైన 668 మంది అభ్యర్థులు

- తుది పరీక్షలకు అర్హత సాధించిన 267 మంది అభ్యర్థులు

ఖమ్మం, డిసెంబర్ 9 (నేటినిజం ప్రతినిధి): రెండవ రోజు దేహధారుఢ్య పరీక్షలకు 668 మంది అభ్యర్థులు హాజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శుక్రవారం 798 మంది అభ్యర్థులు హాజరు కావల్సి వుండగా 668 హాజరైయ్యారని తెలిపారు. ఇందులో 267 మంది అభ్యర్థులు తుది పరీక్షలకు అర్హత సాధించినట్లు తెలిపారు. పోలీసు ఉద్యోగాల ఎంపికలో భాగంగా ప్రతీ అంశం అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి వున్న నేపథ్యంలో ఎటువంటి ఆరోపణలకు తావులేకుండా ఉండేందుకు ప్రతీబ్యాచ్ ఎంపిక ప్రక్రియ జరిగే సమయంలో ప్రతీ ఇవెంట్ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతుందని, అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు వుంటే సీసీటివీ ఫుటేజ్ ద్వారా నివృత్తి చేస్తున్నారని తెలిపారు.

అదేవిధంగా నిర్దేశించిన ఎత్తు కంటే ఒక్క సెంటీమీటర్ తక్కువ వచ్చిన అభ్యర్థులకు వారి విజ్ఞప్తి (అప్పిల్) మేరకు రీ మెజర్మెంట్ (మరల ఎత్తు కొలిచే) అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంటు నుంచే పోటీ చేస్తా- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ

విజయవాడ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఎన్నికల్లోనూ తన పోటీపై సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ విశాఖపట్నం పార్లమెంటు నుంచే తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు.తన విధానాలు ఆలోచనలతో ఏకీభవించే పార్టీలో తాను చేరే అవకాశం ఉందన్నారు. లేదంటే ఇండిపెండెంట్గా అయినా పోటీ చేస్తానని తెలిపారు. 2019 ఎన్నికల ముందు మహారాష్ట్ర కేడర్లో ఐపీఎస్ అధికారిగా ఉన్న లక్ష్మీ నారాయణ స్వచ్ఛంధ పదవీ విరమణ చేశారు.ఆ తర్వాత ఆయన జనసేన పార్టీలో చేరారు. విశాఖపట్నం ఎంపీగా జనసేన నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మూడో స్థానంలో నిలిచారు. 288874 ఓట్లు సాదించారు. మొత్తం ఆయనకు 23 శాతం పైగా ఓట్లు పోలయ్యాయి. ఎన్నికలయ్యాక పవన్ కల్యాణ్ మళ్లీ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకోవడాన్ని అంగీకరించలేక జనసేనకు లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు.ఆ తర్వాత టీడీపీలో వైఎస్సార్సీపీలో బీజేపీలో ఇలా పలు పార్టీలు ఆయనకు ఆహ్వానం పలికాయని.. ఆ పార్టీల్లో చేరనున్నారని పలు వార్తలు వచ్చాయి. అయితే ఇవేమీ నిజం కాలేదు.ప్రస్తుతం లక్ష్మీనారాయణ తూర్పుగోదావరి జిల్లాలో కొంత భూమిని కౌలుకు తీసుకుని ప్రకృతి సాగు చేస్తున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల ఆహ్వానం మేరకు వాటిని సందర్శిస్తున్నారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ విశాఖపట్నం నుంచే ఎంపీగా పోటీ చేస్తానని లక్ష్మీనారాయణ తేల్చిచెప్పారు. జనసేనలోనే ఆయన చేరే అవకాశం ఉందని అంటున్నారు. లక్ష్మీనారాయణ సైతం కాపు సామాజికవర్గానికి చెందినవారే.వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో జగన్ను హైదరాబాద్లో విచారించింది జేడీ లక్ష్మీనారాయణే కావడం గమనార్హం. అప్పుడు సీబీఐ జాయింట్ డైరెక్టర్గా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.

ప్రభుత్వ రంగ బీమా కంపెనీలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు

- ఎల్ఐసి నాలుగు ప్రభుత్వ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రభుత్వ రంగ బీమా కంపెనీలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భారతీయ జీవిత బీమా సంస్థ లో నాలుగు ప్రభుత్వ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేసేందుకు ప్రతిపాదించింది. దీనికి సంబంధించిన చట్టాలను సవరించేందుకు ప్రయత్నిస్తోంది. కాంపోజిట్ ఇన్సూరర్లకు అనుమతి ఇవ్వాలని ప్రతిపాదిస్తోంది. ఈ పరిణామాలను ఈ సంస్థల ఉద్యోగులు కూడా స్వాగతిస్తున్నారు.

బీమా రంగ నిపుణులు చెప్తున్నదాని ప్రకారం, కేంద్ర ప్రభుత్వం కాంపోజిట్ ఇన్సూరర్లను అనుమతించాలని ప్రతిపాదించింది. జీవిత బీమా పాలసీలను, నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆస్తులు, వాహనాలు వంటివాటి కోసం) పాలసీలను అమ్మే బీమా సంస్థనే కాంపోజిట్ ఇన్సూరర్ అంటారు. ఈ ప్రతిపాదనల అమలు కోసం ఇన్సూరెన్స్ యాక్ట్, 1938; ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లలోని వివిధ నిబంధనలను సవరించాలని కేంద్రం నిర్ణయించింది.ప్రభుత్వ ప్రతిపాదనలు ఏమిటంటే, కాంపోజిట్ ఇన్సూరర్లను అనుమతించడం, అవసరమైన కనీస పెట్టుబడిని నిర్ణయించే అధికారాన్ని ఇన్సూరెన్స్ రెగ్యులేటర్‌కు కల్పించడం, చట్టపరమైన పరిమితులను రద్దు చేయడం, పెట్టుబడుల నిబంధనలను మార్చడం, కేప్టివ్స్, ఇతరులు సహా ఇతర రకాల ఇన్సూరర్లకు అనుమతి ఇవ్వడం.స్ట్రాటజిక్ సెక్టర్స్‌లో నాలుగు పబ్లిక్ సెక్టర్ యూనిట్లు ఉండవచ్చునని, నాన్ స్ట్రాటజిక్ సెక్టర్స్‌లో ఒకే ఒక ప్రభుత్వ యాజమాన్యంలోని యూనిట్ ఉంటుందని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గతంలో చేసిన ప్రకటనను బీమా రంగ నిపుణులు గుర్తు చేస్తున్నారు. ఈ ప్రకటనకు అనుగుణంగా ప్రభుత్వం తన నాలుగు నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఎల్ఐసీలో విలీనం చేయవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఆ కంపెనీలు ఏమిటంటే... ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ నాలుగు కంపెనీల ఉద్యోగ సంఘాలు కూడా ఈ పరిణామాలను స్వాగతిస్తున్నాయని చెప్తున్నారు. ఏకైక బలమైన సంస్థగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారని చెప్తున్నారు.కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ఉన్నాయి. అవి ఏమిటంటే, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (వీటిలో ఆఎఅ ఖీవ అనేది నేషనల్ రీఇన్సూరర్ కాగా, ఇఅఆ అ, వ్యవసాయ బీమా కంపెనీలు స్పెషలైజ్డ్ బిజినెస్ యూనిట్లు. వ్యవసాయ బీమా కంపెనీని కూడా తర్వాతి దశలో ఎల్ఐసీలో విలీనం చేసే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఆలిండియా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ త్రిలోక్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ బీమా కంపెనీలను బలోపేతం చేసే చర్యలను తాము స్వాగతిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన చట్ట సవరణలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నిరుపేద విద్యార్థినులకు ఆదుకున్న మై వేములవాడ ట్రస్ట్

-ఆర్థిక సాయం చేసిన ట్రస్ట్ సభ్యులకు, ప్రతాప సంతోష్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినిలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణానికి చెందిన కోడం మౌనిక, మండెపల్లి గ్రామానికి చెందిన కాసిని రేఖ అనే విద్యార్థినులు ల్యాబ్ టెక్నీషియన్ అప్రెంట్ షిప్ కొరకు తలా వెయ్యి రూపాయలు డిడి కట్టలేని పరిస్థితిలో మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ఆశ్రయించగా ఆవిద్యార్థినులకు ఫీజు కట్టడానికి ట్రస్టు సభ్యులు ప్రతాప సంపత్ కుమార్ ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా కాసిని రేఖ, కోడం మౌనిక మాట్లాడుతు మాకు ఆర్థిక సహాయం చేసినందుకు ట్రస్టు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, తాళ్ల పల్లి ప్రశాంత్, ఓద్యాల వేణు, తోట రాజు, జూలపెల్లి రాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు ఆస్పత్రి సిబ్బంది లాబ్ టెక్నిషియన్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 'మండూస్' ఎఫెక్ట్.. తిరుమల, తిరుపతిలో భారీ వర్షం

అమరావతి: డిసెంబర్ 9 బంగాళఖాతంలో ఏర్పడి తమిళనాడు తీరం వైపు దూసుకొస్తున్న మండూస్ తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో మొదలైంది. దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో వర్షం షురూ అయ్యింది. తిరుపతి పట్టణంతోపాటు, తిరుమల దేవస్థానంలో భారీగా వర్షం కురుస్తున్నది.

మండూస్ తుఫాను ప్రభావంతో ఇప్పటికే ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ ఏరియాల్లో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈదురు గాలులు కూడా మొదలయ్యాయి. మండూస్ ప్రభావంతో ఇవాళ అర్ధరాత్రి నుంచి రేపు తెల్లవారుజాము గంటలకు 65 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

సమాజంలో మూఢనమ్మకాలు తొలగాలంటే విద్యార్థి దశ నుండే సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): సమాజంలో మూఢనమ్మకాలు తొలగాలంటే విద్యార్థి దశ నుండే సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలో రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషన్, చారిటబుల్ ట్రస్ట్ లో జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ..

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ జ్ఞానాన్ని అలవర్చుకున్నప్పుడు భవిష్యత్తులో గొప్పవారు అవుతారు. నేడు సమాజం ఎంతో పూర్వగామి చెందినప్పటికీ శాస్త్రీయ జ్ఞానం లోపించడం మూలాన మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయి. వీటితో నేరాలు సైతం విపరీతంగా చోటు చేసుకుంటున్నాయి. వీటిని నిర్మూలించాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ అవగతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, పెద్దలలో మొబైల్ ఫోన్లు వాడకం విపరీతంగా పెరిగింది. దీంతో సామాజిక మాధ్యమాల ఉచ్చులో చిక్కుకొట్టున్నారు. వీటిలో వైరల్ అయ్యే తప్పుడు సమాచారంతో తప్పుడు మార్గాల్లో వెళ్తున్నారు. కావున నేడు అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతికతను సక్రమ మార్గంలో వినియోగించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.

అనంతరం సినిఎంబి మాజీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. మోహన్ రావు మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు ప్రతి విద్యార్థిని బాల్య దశ నుంచే శాస్త్రీయంగా ఆలోచించే విధంగా తయారుచేస్తాయి. సైన్సును బాగా అధ్యయనం చేస్తే గొప్ప శాస్త్రవేత్తగా రాణించవచ్చు. తద్వారా నూతన ఆవిష్కరణలతో సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించవచ్చు. అప్పుడే భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది. దీనికై గొప్ప శాస్త్రవేత్తల ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ విశ్వప్రసాద్, సి.ఐలు అనిల్ కుమార్,ఉపేందర్, మోగిలి, వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరు శంకరయ్య , ట్రస్ట్ వ్యవస్థాపకులు రంగినేని మోహన్ రావు , బాల సాహితివేత్త పత్తిపాక మోహన్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి టి. శ్రీనాథ్ ,కోశాధికారి వరప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు సి. రామరాజు, జిల్లా అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్ , గౌరవ అధ్యక్షులు మార్వాడి గంగం రాజు, వివిధ జిల్లాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఏడేళ్ళ తన పదవీ కాలంలో తాను సర్వస్వం కోల్పోయా

-ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడేళ్ళ తన పదవీ కాలంలో తాను సర్వస్వం కోల్పోయానని, మానసిక ఆరోగ్యం దగ్గర నుంచి కుటుంబ జీవితం వరకు అన్నిటినీ కోల్పోయానని తెలిపారు. అదే సమయంలో తాను అనేక మంది నుంచి ఆశీర్వాదాలు పొందానని చెప్పారు.అవినీతి, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్ పై ఆరోపణలను నమోదు చేయాలని ఢిల్లీ కోర్టు గురువారం ఆదేశించింది. కమిషన్‌లో వివిధ ఉద్యోగాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను నియమించేందుకు స్వాతి, మరికొందరు తమ పదవులను దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు తెలిపింది.

ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, సానిటరీ ప్యాడ్స్ పంపిణీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ వారి సహకారం తో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామ పంచాయతీ అవరణ లో ఈనెల 10 తేదీన శనివారం ఉదయం 9:30 నుంచి 2:00 గంటల వరకుప్రతిమ ఫౌండేషన్ వారి సంచార ఆరోగ్య రథంచే ఉచిత మేగా వైద్య శిబిరం మరియు ఉచిత సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి కౌశిక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్,జోగాపూర్ గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శ రాములు , జెడ్పిటిసి నాగం కుమార్, ఎంపీటీసీ మ్యాకల గణేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపు కి గ్రామ ప్రజలువిచ్చేసి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. సమాచారం కొరకు సంప్రదించ వలసిన ఫోన్ నంబర్స్ 9550160901,9908928942

అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలు పరిశీలన

-ఫింగర్ ప్రింట్ డివైస్ తో వేలిముద్రలు పరిశీలించిన : వేములవాడ పోలీసులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): డిసెంబర్09, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో శుక్రవారం పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఏవైనా కేసుల్లో భాగస్వామ్యం ఉండి, అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాతనేరస్థులను కనిపెట్టి,నేరాలు నియంత్రించడానికి ఫేస్ రికగ్నేషన్, ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ పరిసరప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల వేలిముద్రలు వేములవాడ పోలీసు వారిచే పరిశీలించడం జరిగింది.

మచిలీపట్నం స్వర్ణకారులకు ఇండియన్ బ్యాంక్ ద్వారా ముద్ర లోన్లు పంపిణీ

మచిలీపట్నం డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మచిలీపట్నం స్థానిక వేముల నుబ్బారావు గారి కళ్యాణమండపం నందు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ కామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘం వారికి 50 మందికి 4 లక్షల 50వేల రూపాయలు చొప్పున 2 కోట్ల 25 లక్షలు రూపాయలు ప్రధానమంత్రి కిషోర్ యోజన (ముద్ర) పథకం ద్వారా మచిలీపట్నం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హలోక్ కుమార్ మహేశ్వరి , రాష్ట్ర అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ అధ్యక్షతన అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు, కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), కొనకల్ల బుల్లయ్య , సమక్షంలోపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు , శివకోటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అమానుల్లా కార్యదర్శి పెంట వెంకటరమణ పట్టణ అధ్యక్షులు, చిట్టూరి శివప్రసాద్ , ప్రధాన కార్యదర్శి మానేపల్లి దుర్గా, వాసా బత్తుల శ్రీనివాస్ మచిలీపట్నం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మానేపల్లి బ్రహ్మాజీ, షేక్ రబ్బాని గారు, వైసీపీ బీసీ నాయకుడు సుతారి ఉదయ్ కార్పొరేటర్ ఆనంద్ గారు శ్రీరామ్ చిన్న శేషు బ్రహ్మంగారు , తదితరులు పాల్గొన్నారు.

59వ ఫెమినా మిస్ ఇండియా రిజిస్ట్రేషన్ ఇప్పుడు మొదలైంది

హైదరాబాద్, డిసెంబర్ 9 ఒక వారసత్వాన్ని సృష్టించడానికి మీరు సిద్ధమేనా? భారతదేశం తరఫున ప్రపంచ వేదిక మీద అడుగుపెట్టి, దేశానికి పేరుప్రతిష్టలు సాధించడానికి ఇదొక అవకాశం. 59వ వివిఎల్?సిసి ఉ ట్రెండ్స్ లు ఫెమినా మిస్ ఇండియా 2023ని నహ సమర్పిస్తున్నారు, దీన్ని మణిపూర్ టూరిజం, ఒఆర్ఆర్ఎ ఫైన్ జ్యువలరీ ఉ రజ్నిగంధా పెరల్స్ కో-పవర్ చేస్తున్నారు, ఇందులో పాల్గొనడానికి ఇప్పుడు ఎంట్రీలని ఆహ్వానిస్తున్నారు.

రోల్ మోడల్స్ గా, అంబాసిడర్స్ గా, మహిళలు వారి పూర్తిస్థాయి సామర్థ్యాలని గ్రహించేలా సాయం చేయడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా మిస్ ఇండియా ఆర్గనైజేషన్, అంతర్జాతీయ ప్రభావంతో, సామాజిక ప్రభావంతో ఒక పర్యావరణాన్ని నిర్మించాలని చూస్తోంది, అది ప్రపంచస్థాయిలో భారత దేశానికి గౌరవం తెస్తుందని ఆశిస్తోంది. వ్యక్తిత్వం, ప్రత్యేకత, స్వీయ వ్యక్తీకరణని ప్రోత్సహించడం, యువతలో గణనీయమైన, ఆశావహమైన విలువని సృష్టించడం అనే భావాలని పాదుకొల్పడం ద్వారా యువతులకి సాధికరత కల్పించడానికి, వారిలో ధైర్యాన్ని చూపించడానికి, మైఖరులు మార్చడానికి అందం అనే శక్తి పనిచేస్తుందని ఫెమినా మిస్ ఇండియా సంస్థ బలంగా నమ్ముతోంది.

దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాల విజేతలని ఒక గ్రాండ్ ఫినాలో రాత్రిలో ప్రదర్శించడానికి, 29 రాష్ట్రాల (ఢిల్లీతో సహా), కేంద్రపాలిత ప్రాంతాల (జమ్ము కాశ్మీర్ తో సహా) సంయుక్త ప్రతినిధుల కోసం జాతీయస్థాయి వెతుకులాట ప్రారంభమైంది. ఇందుకోసం, ఈ ఎంపిక వ్యవస్థలోకి వచ్చి ఇందులో పాల్గొనడానికిగాను ఆన్?లైన్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్, దానివెంట ఐదు పట్టణాల్లో, అంటే, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, గువహతి, కొల్?కతాల్లో జనవరి ఉ ఫిబ్రవరి 2023లో జోనల్ ఆడిషన్లు నిర్వహిస్తారు .

30 రాష్ట్ర విజేతలు పెజెంట్ బూట్ కాంప్ లో పాల్గొంటారు, ఇక్కడ వర్క్?షాప్?లు, ఫోటో షూట్లు, సబ్-టైటిల్ పోటీలు, అవార్డ్స్ రాత్రి ఘనమైన కార్యక్రమాలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు, ఇవన్నీ కలిసి గ్రాండే ఫినాలే ఎక్స్?ట్రావెగంజాగా మారేలా ఎన్నో కార్యక్రమాలని నిర్వహిస్తారు. ఫెమినా మిస్ ఇండియా టైటిల్ ని గెలుచుకోడం వల్ల మీకు కీర్తిప్రతిష్టలు రావడం మాత్రమేకాక, గ్లామర్, ఎంటర్టయిన్మెంట్ ప్రపంచానికి కేంద్రంగా భావించే మాక్సిమమ్ పట్టణం అయిన - ముంబైలో నివశించే అవకాశంకూడా అందివస్తుంది.

ఇంతేకాక, గ్రాండ్ ఫినాలేలో పాల్గొనేందుకు రాష్ట్ర విజేతలు సిద్ధమవడంలో మాజీ మిస్ ఇండియా, బాలీవుడ్ స్టార్ నేహా ధూపియా వారిని తీర్చిదిద్దడానికి సాయపడతారు. తన అనుబంధం గురించి మాట్లాడుతూ నేహా ధూపియా "ప్రతి ఏటా, ఫెమినా మిస్ ఇండియా యాత్ర నన్ను తిరిగి నేర్చుకునే, అనుభవాలు సంపాదించుకునే దశకి తీసుకెళుతోంది, అవి నా జీవితాంతం జ్ఞాపకం వుంటాయి. ఈ యువ రాష్ట్ర విజేతలు ప్రపంచాన్ని ఎదుర్కోడానికి సిద్ధమవుతూ, ఎంతో స్ఫూర్తితో ముందడుగేయడం నాకెప్పుడూ గొప్పగా వుంటుంది. విజయం సాధించాలన్న వారి కృత నిశ్చయం నాతోనహా అందరికీ ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగానే వుంటుంది" అన్నారు.

'డ్యూయెట్ క్రెడిట్ కార్డ్'ను లాంఛ్ చేసిన పైసాబజార్, ఆర్‌బీఎల్ బ్యాంక్

హైదరాబాద్, డిసెంబర్ 9 వినియోగదారు క్రెడిట్ మరియు ఉచిత క్రెడిట్ స్కోర్ ప్లాట్‌ఫామ్, డిజిటల్ మార్కెట్‌ప్లేస్ అయిన పైసాబజార్, ఆర్‌బీఎల్ బ్యాంక్‌లు ఉమ్మడిగా సహ సృష్టి చేసిన "డ్యుయెట్" క్రెడిట్ కార్డ్‌ను ఇవినియోగదారుల రెండు విభిన్న అవసరాలను ఇబ్బంది లేకుండా నెరవేర్చే 2-ఇన్-1 ప్రొడక్ట్ ఈ డ్యూయెట్. ఈ క్రెడిట్ కార్డ్, కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్‌లను మరియు తక్షణమే బ్యాంక్ ఖాతాకు డబ్బును బదిలీ చేయగలిగేలా ఆర్‌బీఐల్ బ్యాంక్ అందించే లైన్-ఆఫ్-క్రెడిట్‌ను అందిస్తుంది.

డ్యూయెట్ అనేది ఆర్‌బీఎల్ బ్యాంక్ అందిస్తున్న జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్, ఇది అందించే క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు. గరిష్ట పరిమితి లేకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కొనుగోళ్లు అన్నింటిపై ఫ్లాట్ 1 శాతం క్యాష్‌బ్యాక్‌ను ఈ కార్డ్ అందిస్తుంది. డ్యూయెట్ ప్రత్యేకంగా పైసాబజార్ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉండగా, ఇది ఆరంభం నుంచి చివరి వరకూ పూర్తి డిజిటల్ ప్రక్రియను కలిగి ఉంది. ఇది పైసాబజార్ అందించే నియో-లెండింగ్ ఉత్పత్తి సూట్‌లో భాగంగా నిలుస్తుంది. పైసాబజార్‌లోని పైసా ఆన్ డిమాండ్ (ఖనీఆ) క్రెడిట్ కార్డ్‌ని డ్యూయెట్ భర్తీ చేస్తుంది.

ఆర్‌బీఎల్ బ్యాంక్, హెడ్ ఆఫ్ ప్రొడక్ట్స్ - క్రెడిట్ కార్డ్స్, ఉత్కర్ష్ సక్సేనా మాట్లాడుతూ, "పైసాబజార్‌తో ఈ భాగస్వామ్యం ద్వారా మా క్రెడిట్ ఆఫర్‌లను విస్తరించడానికి సంతోషిస్తున్నాము. ఇది సౌకర్యవంతమైన క్రెడిట్ ప్రొడక్ట్, అలాగే అనేక విలువ ఆధారిత ప్రతిపాదనలతో కలిపి కస్టమర్‌లకు మెరుగైన క్రెడిట్ కార్డ్ అనుభవాన్ని అందించడానికి ఇది మాకు సహాయం చేస్తుంది," అన్నారు.

పైసాబజార్, సీనియర్ డైరెక్టర్, గౌరవ్ అగర్వాల్ మాట్లాడుతూ, "పైసాబజార్‌లో, ఉత్పత్తి, ప్రక్రియ మరియు భాగస్వామ్యం ద్వారా భారీ వినియోగదారుల విభాగాలలో ఇప్పటికే ఉన్న అవసరాల అంతరాలను తీర్చడానికి మేము ఆవిష్కరణపై స్పష్టమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాము. ఖీఒ బ్యాంక్‌తో డ్యుయెట్, మా ప్రయాణంలో మరో అడుగు, మేము మా వినియోగదారులకు మరియు రుణ వ్యవస్థకు నిజమైన విలువను జోడించే లక్ష్యంతో, మా నియో-లెండింగ్ వ్యూహాన్ని బలోపేతం చేస్తున్నాము," అని అన్నారు.

పరిశ్రమలో నిర్దిష్ట ఆవిష్కరణలు, నరఫరా మరియు ప్రక్రియ అంతరాలను అధిగమించడం కోసం, పైసాబజార్ తన నియో-లెండింగ్ వ్యూహాన్ని రూపొందిస్తోంది. వినూత్న రుణ పరిష్కారాలను అందించడం అలాగే భౌగోళిక ప్రాంతాలు, ఆదాయ స్థాయిలు ఇంకా క్రెడిట్ ప్రొఫైల్‌లలో పెద్ద విభాగాలకు క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేయడం దీని ప్రదాన లక్ష్యం.

వెల్వెట్ బేకర్స్ అండ్ బిర్యాని షాప్ ప్రారంభం

ఖమ్మం, డిసెంబర్ 9 (నేటినిజం ప్రతినిధి): శుక్రవారం ఖమ్మం నగరంలోని 12 వ డివిజన్ మమతా హాస్పిటల్ ఎదురుగా ప్రొప్రైటర్ వరుణ్ ఇందు, నూతనంగా ఏర్పాటు చేసిన వెల్వెట్ బేకర్స్ అండ్ బిర్యాని మినీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అనంతరం ముఖ్య అతిథులందరికీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, కురాకుల వలరాజు, మంత్రి పి ఏ చిరుమామిళ్ల రవి కిరణ్, వెల్వెట్ బేకర్స్ అండ్ బిర్యాని రెస్టారెంట్ సిబ్బంది మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాబ్‌ను విడుదల చేసిన హైదరాబాద్ నెక్సస్ మాల్

హైదరాబాద్, డిసెంబర్ 9: హైదరాబాద్ నెక్సస్ మాల్స్‌లో బ్లాక్‌స్టోన్ రియల్ ఎస్టేట్ ఫండ్స్ యాజమాన్యంలోని నిర్వహించబడుతున్న భారతదేశంలోని రిటైల్ ప్లాట్‌ఫారమ్, నెక్సస్ మాల్స్ గ్రాబ్ ఇంటరాక్టివ్ ఆన్‌లైన్ గేమ్‌ను మాల్స్‌లో ఏదైనా ప్రత్యేక డీల్‌లు, డిస్కౌంట్‌లను సంపాదించడానికి విడుదల చేసింది. ఈ గేమ్ అన్ని వయసుల వారికి అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు ఆడటం, ప్రత్యేక ఆఫర్‌లను పొందడం ప్రారంభించే ముందు క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయాలి.నెక్సస్ మాల్స్ గ్రాబ్ మొదటి-రకం గేమిఫికేషన్, దీని ఫీచర్లు గేమర్‌లు, నాన్-గేమర్‌ల కోసం ఖచ్చితంగా విజయవంతమవుతాయి.నెక్సస్ మాల్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిశాంక్ జోషి మాట్లాడుతూ, "నెక్సస్ మాల్స్‌లో, మేము మా కస్టమర్‌లకు ప్రత్యేకమైన అనుభవాన్ని అందించడానికి నిరంతరం కృషి చేస్తాము. నెక్సస్ గ్రాబ్ అనేది ఒక ప్రత్యేకమైన చొరవ, ఇది ప్రజలు ప్రత్యేక డీల్‌లను సంపాదించడానికి ఆహ్లాదకరమైన మార్గాన్ని అందిస్తుంది. వారికి ఇష్టమైన స్టోర్‌లలో డిస్కౌంట్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. సెలవు సీజన్‌లో మీరు మీ కోసం లేదా ప్రియమైన వారి కోసం షాపింగ్ చేసినా, అది షాపింగ్ అనుభవాన్ని మరింత ఆనందదాయకంగా మార్చగలదు." అని తెలిపారు.నెక్సస్ మాల్స్ పోర్ట్‌ఫోలియోలో 150 కంటే ఎక్కువ జాతీయ,అంతర్జాతీయ బ్రాండ్‌లు నెక్సస్ గ్రాబ్‌లో పాల్గొంటున్నాయి. నెక్సస్ గ్రాబ్ యాక్టివేషన్ నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో పరిమిత కాలం వరకు మాత్రమే ప్రత్యక్షంగా ఉంటుంది.

BEFORE THE COMMISIONER FOR EMPLOYEES WORKMEN COMPENSATIONER OF LABOUR I TWIN CITIEST. ANJAIAH BHAVAN, RTC X ROADS, AT:HYDERABAD. E.C.NO.98 OF 2019

BETWEEN:
Ramavath Challaram
..Appellant
AND
Mohd Nooruddin
…Opposite Parties
Mohd Nooruddin,
S/o.Khajamiya,
Occ:Business,
R/o.H.No.1-11-48,
Phulan , Nizamabad
Dist.Telangana state.
…Opposite Parties

Please take notice that the above named applicant filed W.C. against you and others for compensation praying that the Hon'Ble court for grant of compensation in favour of the petitioners.The Hon'Ble court posted the above case on **12-12-2022** at 3 P.M. for your appearance either in person or through an advocate failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
M/s.M.Vishwanath K.Hanumandlu,
Advocates
H.No.6-3-354/8/6
Hindi Nagar, Panjagutta,
Hydearabad.

BEFORE THE COMMISIONER FOR EMPLOYEES WORKMEN COMPENSATIONER OF LABOUR I TWIN CITIEST. ANJAIAH BHAVAN, RTC X ROADS, AT:HYDERABAD. E.C.NO.31 OF 2021

BETWEEN:
Ramidi Lakshmamma and Others.
…..Appellant
AND
Venkat ReddyKontham
… Opposite Parties
To,
VenkatReddy Kontham
S/o.Buchi Reddy,
A/a:Major,Occ:Owner Of The Borewell Lorry Bearing No.AP 29 AT 6676, R/o.Plot No.103,3-54/2,Mallikarjuna nagar,
Uppal depo,R.R.Dist.
…Opposite Parties

Please take notice that the above named applicant filed W.C. against you and others for compensation praying that the Hon'Ble court for grant of compensation in favour of the petitioners.The Hon'Ble court posted the above case on **4-1-2023** at 3 P.M. for your appearance either in person or through an advocate failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
M/s.V.Venkateshwar Rao ,
Advocate
H.No.52/4,Bandi Sattaiah Colony,Uppal
Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XII ADDL. CHIEF JUDGE AT CITY CIVIL COURT AT SECUNDERABAD G.W.OP NO. 05 OF 2022

Between;
1) Thanneeru Pramoda W/o. Volimineni Jaya Krishna, Aged about: 43 years, Occ: House Wife, R/o. Flat No. 2105, Block: 8, Myhome Avatar Apts, Nanakramguda Service Road, Puppala guda, Rajendranagar, Narsingi, KV Ranga Redy Dist. Pin Code: 500 089.
2) Kovida Volimeneni Priya, D/o. V. Jaya Krishna, Aged about: 15 Yrs, (Minor). Occ: Student, R/o. Flat No. 2105, Block:8, Myhome Avatar Apts, Nanakramguda Service Road, Puppala guda, Rajendranagar, Narsingi, KV Ranga Reddy Dist. Pin Code:500 089. Petitioner No.2 being the minor Rep by her natural mother i.e. Petitioner No.1)
... Petitioner's
And
1. All CONCERNED
.. Respondent

Please take Notice that the above GW.OP No. 05 of 2022 is posted for your appearance in the above suit on **06-01-2023.** If you fail to attend before the Hon'ble Court in the above suit on **06-01-2023** at 10.30 AM the matter will be decided Exparte.

By order of the Hon'ble XII Addl Chief judge: at Secunderabad.
T. CHAITANYA KUMAR
Advocate
Flat No. 101,
First Floor, Gouri Apts.,
St No.4, AP Housing Board, Himayatnagar
Hyderabad. Telangana
Cell: 8519808800

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.